PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 186 | విజయవాడ, శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 7 February 2025 | Rs

పెండింగ్ బిల్లుల ఆమోదానికి మూడేళ్లేందుకు?..

- తమిళనాడు గవర్నర్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు

7

శుభ్‌మన్ జోరు

- శ్రేయస్, అక్షర్ అర్ధసెంచరీలు
- తొలి వన్డేలో ఇంగ్లండ్‌పై భారత్ ఘన విజయం

8

వచ్చే 3 నెలలు జనంలోకి

అన్నదాత సుఖీభవపై రాని స్పష్టత
మంత్రివర్గ భేటీలో చర్చలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి – అమరావతి

ఇకపై జనంలోకి విస్తృతంగా వెళ్లేందుకు దృష్టిసారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులను ఆదేశించాచు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం జరిగిం. సచివాలయంలో జరిగిన ఈ సమావేశం చివర్లో అధికారులు వెళ్లిపోయిన తరువాత ఆయన మంత్రులతో మాట్లాడుతూ ఈ మేరకు చెప్పినట్లు తెలిసింది. ప్రజల్లోకి వెళ్లడానికి సంబంధించిన పథకాలను రూపొందించుకోవాలని ఆయన చెప్పారు. రానున్న మూడు నెలల కాలంలో ఈ విషయానికే ప్రాధాన్యత ఇవ్వాలని సిఎం సూచించినట్లు సమాచారం. . నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశంగా కూడా ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. వెనుకబడిన తరగతుల వారికి 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. దీనికి సంబంధించి బిసి, ఎస్.సి,ఎస్‌టి మైనార్టీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు 2019లోచేసిన చట్టాన్ని వెనుకకు తీసుకోవాలని, అందులో ఉన్న లోటుపాట్లను సరిదిద్ది కొత్తగా చట్టాన్ని తీసుకురావాలన్న అభిప్రాయం కూడా ఈ సందర్భంగా వ్యక్తమైనట్లు తెలిసింది. మానిఫెస్టోలో ప్రకటించిన పలు పథకాల అమలుకు కట్టుబడి ఉన్నట్లు ఈ సందర్భంగా సిఎం చెప్పినట్లు సమాచారం. తల్లికి వందనం కార్యక్రమాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తామని, ఇదే విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు.



అలాగే మత్స్యకార భరోసాపైనా స్పందిస్తూ ఏప్రిల్ నుంచి అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అయితే అన్నదాత సుఖీభవపై మాత్రం స్పష్టత ఇవ్వలేదని తెలిసింది. ఈ పథకంపై విధి విధానాలు రూపొందించాలని మాత్రం అధికారులకు చెప్పినట్లు మంత్రులకు వివరించినట్లు సమాచారం.డొక్కా సీతమ్మ పేరున మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ పథకంలో చేయాల్సిన మార్పులపై ఆ శాఖ మంత్రి లోకేష్ ఇతర మంత్రులకు వివరించినట్లు తెలిసింది. సన్నబియ్యంతో ఈ పథకాన్ని అమలు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు.

మంత్రులకు ఫైళ్ల క్లియరెన్స్ ర్యాంకులు

ఫైళ్ల క్లియరెన్స్‌కు సంబంధించిన ర్యాంకులను ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వాటి వివరాలు :

ర్యాంకు ...	మంత్రి పేరు
1	ఎన్ఎండి ఫరూఖ్
2	కందుల దుర్గేష్
3	కొండపల్లి శ్రీనివాస్
4	నాదెండ్ల మనోహర్
5	డోలా బాల వీరాంజనేయస్వామి
6	నారా చంద్రబాబు (సిఎం)
7	సత్యకుమార్ యాదవ్
8	నారా లోకేష్
9	బిసి జనార్దన్‌రెడ్డి
10	పవన్‌కల్యాణ్ (డిప్యూటీ సిఎం)
11	సవిత
12	కొల్లు రవీంద్ర
13	గొట్టిపాటి రవికుమార్
14	పి నారాయణ
15	డిజి భరత్
16	ఆనం రామనారాయణరెడ్డి
17	కింజరాపు అచ్చెన్నాయుడు
18	రాంప్రసాద్‌రెడ్డి
19	గుమ్మిడి సంధ్యారాణి
20	వంగలపూడి అనిత
21	అనగాని సత్యప్రసాద్
22	నిమ్మల రామానాయుడు
23	కొలుసు పార్థసారథి
24	పయ్యావుల కేశవ్
25	వాసంశెట్టి సుభాష్

బేడీలతో భారతీయులు!

వెనక్కి పంపిన భారతీయులపై అమెరికా అమానవీయంగా వ్యవహరించిందని రుజువుయింది. భారతీయులకు బేడీలను వేసిన వీడియాను స్వయంగా అమెరికా సరిహద్దు గస్తీ బృందం (యుఎస్ బోర్డర్ పెట్రోల్) చీఫ్ మైఖేల్ డబ్ల్యు బాంక్స్ ఎక్స్‌లో పోస్టు చేశారు. భారతీయుల్ని విజయవంతగా తిప్పిపంపించామని పోస్టులో తెలిపారు. ఈ వీడియో ఇప్పడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పూర్తి వార్త 7వ పేజీలో..

దద్దరిల్లిన పార్లమెంట్

- భారతీయుల తరలింపుపై అమెరికా అమానవీయం
- చేతులకు బేడీలు వేసుకొని వినూత్న నిరసన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భారతీయుల తరలింపులో అమెరికా ప్రభుత్వం పాల్పడిన అమానవీయతపై గురువారం పార్లమెంట్ దద్దరిల్లింది. ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో ఆందోళనకు దిగాయి. ప్రధాని మోడీ మౌనమేల అంటూ ప్రశ్నించాయి. మౌనం వీడి స్పందించాలని, భారతీయులు ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు మకర ద్వార్ ముందు చేతులకు బేడీలు వేసుకొని ఇండియా బ్లాక్ పార్టీల ఎంపిలు వినూత్న నిరసన తెలిపారు. కాంగ్రెస్, డిఎంకె, ఎస్‌పి, ఎస్‌సిపి, సిపిఎం, సిపిఐ, ఆప్, ఆర్‌జెడి, జెఎంఎం, నేషనల్ కాన్ఫరెన్స్, ఆర్ఎస్‌పి, ఐయుఎంఎల్, విసికె, ఎండిఎంకె తదితర పార్టీల ఎంపిలు ఆందోళన చేపట్టారు. భారతీయులను స్వదేశానికి అమెరికా పంపిన విషయంలో కేంద్ర వైఫల్యానికి మిగతా 7లో

అమెరికా తీరును ఖండించిన సిపిఎం

న్యూఢిల్లీ : అమెరికాలో చట్టబద్ధమైన పత్రాలు లేకుండా నివసిస్తున్న భారతీయులను స్వదేశానికి పంపే విషయంలో వారి పట్ల అమెరికా వ్యవహరించిన తీరు ఎంత మాత్రమూ ఆమోదయోగ్యంగా లేదని సిపిఎం విమర్శించింది. ట్రంప్ సర్కార్ తీరును తప్పుబట్టింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో గురువారం ఒక ప్రకటన జారీ చేసింది. అమెరికాలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించిన, నివసిస్తున్న 104మంది భారతీయులను భారత్‌కు పంపేందుకు అమెరికా అధికారులు వ్యవహరించిన తీరు గర్హనీయమని, ఇది ఆమోదయోగ్యం కాని వైఖరని ఆ ప్రకటన పేర్కొంది. అమెరికా సైనిక రవాణా విమానంలో దాదాపు 24గంటల పాటు సుదీర్ఘ ప్రయాణం చేయాల్సిన వారికి, కదలడానికి వీల్లేకుండా చేతులకు సంకెళ్ళు వేశారని పేర్కొంది. తమ పౌరుల పట్ల అమెరికా అంత అమానవీయ రీతిలో వ్యవహరించినప్పటికీ దానికి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా పిరికిపంద వైఖరిని మోడీ ప్రభుత్వం అనుసరించిందని విమర్శించింది. ఇంకొన్ని విడతల్లో మరింత మంది భారతీయులను తరలిస్తారని భావిస్తున్నందున వారి పట్ల అమెరికా అధికారులు మానవత్వంతోనూ, గౌరవప్రదమైన రీతిలో వ్యవహరించేలా భారత ప్రభుత్వం చూడాల్సి వుందని పార్టీ పేర్కొంది.

ఎస్‌బిఐ భళా..

- తగ్గిన మొండి బాకీలు
- క్యూ3 లాభాల్లో 84 శాతం వృద్ధి

3

11, 12న మన్యం బంద్‌కు మద్దతు

- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర

కోలాహలంగా పిడిఎఫ్ అభ్యర్థుల నామినేషన్లు

- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి కె విజయగౌరి
- ఉభయగోదావరి గ్రాడ్యుయేట్ స్థానానికి డివి రాఘవులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో, ఏలూరు అర్బన్, సిటీ

రెండు ఎంఎల్‌సి స్థానాలకు పిడిఎఫ్ అభ్యర్థులు గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. తమ మద్దతుదారులు, అభిమానులతో వచ్చి ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ నేపథ్యంలో కోలాహలం నెలకొంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి విశాఖ కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి తరలివచ్చిన యుటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆమె సరస్వతి పార్క్ నుంచి భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. మార్గమధ్యంలో జగదాంబ థియేటర్‌కు ఎదురుగా ఉన్న తెన్నేటి విశ్వనాథం విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కలెక్టరేట్‌కు ర్యాలీగా చేసుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరేంధిర ప్రసాద్‌కు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద జరిగిన బహిరంగ సభకు ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యా రంగాన్ని నాశనం చేసే సంస్కరణలను ప్రభుత్వాలు అనుసరిస్తూ ప్రభుత్వ పాఠశాలలను మూసెయ్యడానికి బ్లూ ప్రింట్ సిద్ధం చేశాయన్నారు.

డివి.రాఘవులు నామినేషన్ ర్యాలీలో కెఎస్.లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వర్లు, ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల నేతలు, కార్యకర్తలు

దీనికి వ్యతిరేకంగా పోరాడే ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ మాత్రమేనని తెలిపారు. రాష్ట్రంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల జీవితాలు దయనీయంగా మారాయని, వారి కోసం ప్రభుత్వం చట్టం చేసేలా పిడిఎఫ్ పోరాడుతోందని అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో గత మిగతా 7లో

వాటర్‌గేజ్ ఏర్పాటును అంగీకరించం

- కెఆర్ఎంబికి తేల్చిచెప్పిన ఎపి
- కార్యాలయాన్ని విజయవాడకు తరలించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

కృష్ణా నదిలో ఎపివైపు వాటర్ గేజ్‌ల ఏర్పాటును తాము అంగీకరించడం లేదని, తాము ఎన్ని నీళ్ల వాడుకోవాలో మాకు తెలుసని జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్.. కెఆర్ఎంబి అధికారులకు తేల్చిచెప్పారు. గురువారం సాయిప్రసాద్, ఇన్ఎసిలు వెంకటేశ్వరరావు, రత్నకుమార్ తదితరులను కెఆర్ఎంబి కార్యదర్శి కలిశారు. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న అంశాలపై చర్చించారు. వీటిల్లో ముఖ్యంగా కృష్ణానదిలో ఎపి నీటి వినియోగానికి సంబంధించి వాటర్‌గేజ్‌లు ఏర్పాటు చేయాలనే అంశంపై చర్చకు వచ్చింది. దీన్ని ఎపి అధికారులు తిరస్కరించారు. ఎపికి వచ్చిన నీటిని ఎలా వాడుకోవాలనే అంశం కెఆర్ఎంబికి అవసరం లేదని, ఉమ్మడి జలాల అంశంపైనే మాట్లాడాలని సూచించారు. మా నీటి వాడకంపై లెక్కలు ఎందుకని ప్రశ్నించారు. దీన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే మిగులు జలాలు వాడుకునే హక్కున్న రాష్ట్రంగా తమ నీటి వినియోగంపై లెక్కలు ఎందుకని ప్రశ్నించారు. ఇది రాష్ట్ర హక్కులను హరించడమేనని ఘాటుగానే చెప్పినట్లు తెలిసింది. దీంతోపాటు అంతర్గత చర్చల్లో బనకచర్ల రెగ్యులేటర్ అంశంపైనా కెఆర్ఎంబి అధికారులు ప్రస్తావించినట్లు సమాచారం. నీటి తరలింపు వివరాలను కెఆర్ఎంబి అధికారులు అడిగినట్లు తెలిసింది. నాగార్జునసాగర్ వద్ద ఎపి వైపు ఉన్న సిఆర్‌పిఎఫ్ భద్రతను ఉపసంహరించుకున్న నేపథ్యంలో అక్కడ భద్రత అంశంపైనా చర్చించారు. ఉంటే రెండువైపులా ఉండాలని, ఎపి ఉపసంహరించుకున్న నేపథ్యంలో తమవైపు ఎపిఎస్‌పిఎఫ్ సిబ్బందిని నియమిస్తామని చెప్పినట్లు తెలిసింది. అటువైపు కూడా సిఆర్‌పిఎఫ్ సిబ్బంది అవసరం ఉందా లేదా అనేది పరిశీలించాలని కెఆర్ఎంబికి సూచించారు. ప్రస్తుతం కెఆర్ఎంబి కార్యాలయం హైదరాబాద్‌లో ఉందని, గత ప్రభుత్వం దీన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని జిఒ ఇచ్చిందని, దీన్ని రద్దు చేసి విజయవాడలో ఏర్పాటు చేయాలని అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరిస్తామని సాయిప్రసాద్ హామీనిచ్చారు.

గిరిజన మహిళలపై ఒడిషా సిఎం అనుచిత వ్యాఖ్యలు

భువనేశ్వర్ : గిరిజన మహిళలను ఉద్దేశించి ఒడిషా ముఖ్యమంత్రి, బిజెపి నాయకులు మోహన్ మాఝి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గిరిజన యువతులు అందంగా ఉండరని, వారు నల్లగా ఉంటారని ముఖ్యమంత్రి వ్యాఖ్యనించారు. అందుకే తాను గిరిజన యువతిని పెండ్లి చేసుకోలేదని పేర్కొన్నారు. మయూర్‌భంజ్ జిల్లాలో జరిగిన ఉత్సవ్‌లో ఆయన మాట్లాడుతూ 'నేను తెల్లగా ఉన్న అమ్మాయినే పెళ్లాడలని ఎప్పుడూ కోరుకున్నా. కానీ గిరిజన అమ్మాయిలు అందంగా ఉండరు. అందుకే నేను మయూర్‌భంజ్ అమ్మాయిని పెండ్లి చేసుకున్నా. ఆ జిల్లాతో నా అనుబంధం అలా ఏర్పడింది' అంటూ ఆయన వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు గిరిజన మహిళల మనోభావాలను దెబ్బతీశాయని, ఆయన క్షమాపణ చెప్పాలని ప్రతిపక్ష బిజు జనతాదళ్ (బిజెడి) డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఆయన వివక్షత మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని బిజెడి

ఒడిషా ముఖ్యమంత్రి మోహన్ మాఝి

సీనియర్ నేత సరోజిని హెంబ్రామ్ విమర్శించారు. గిరిజనుల భద్రత, సంక్షేమానికి కృషి చేయడానికి బదులుగా గిరిజన మహిళల అందం గురించి అమానకరంగా మాట్లాడ్డం నిజంగా దురదృష్టకరమని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గిరిజనుల అభివృద్ధి నిర్లక్ష్యం చేయబడిందని విమర్శించారు. కాంగ్రెస్ కూడా ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది.

విశ్వవిద్యాలయాల్లో యుజిసి జోక్యం తగదు

- యుజిసి మార్గదర్శకాలు-2025పై మేధావులతో సదస్సు

2

చాట్‌జిపిటి మొరాయింపు

- పలు దేశాల్లో నిలిచిన సేవలు

న్యూయార్క్ : ప్రముఖ కృత్రిమ మేధ సంస్థ అయిన చాట్‌జిపిటి సేవలు అనేక దేశాల్లో గురువారం స్తంభించాయి. ఓపెన్ ఎఐ మోడల్ సేవలు అందిస్తున్న ఈ సంస్థ గంటల పాటు మొరాయించినట్లు వివిధ వార్తా సంస్థలు పేర్కొన్నాయి. చాలామంది వినియోగదార్లు సైతం చాట్‌జిపిటి సేవలను యాక్సెస్ చేయలేకపోతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదటిసారి గురువారం ఉదయం 10 గంటల సమయంలో 1,400 మంది యూజర్లు డౌన్‌డిక్టేటర్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై చాట్‌బాట్‌లలో ఇబ్బందులపై ఫిర్యాదులు చేశారు. వీటిల్లో చాలా వరకు చాట్ జిపిటికి సంబంధించినవే. సేవలు నిలిచిపోవడంపై చాట్‌జిపిటి స్పందించింది. తమ ఓపెన్ ఎఐ మోడల్ సేవల్లో సమస్యలు తలెత్తిన విషయం వాస్తమేనని పేర్కొంది. అదే సమయంలో ఎపిఐ, సోరలో కూడా ఇలాంటి పరిస్థితే ఉంది. ఈ విషయాన్ని గురువారం ఉదయం 9.58కి గుర్తించినట్లు.. దీని రికవరీ కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.

9 నెలల్లో అన్నీ వైఫల్యాలే

- అప్పుల్లో రికార్డు బద్దలు
- మీడియాతో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

సూపర్‌సిక్స్ అంటూ 143 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేశారని, వాటిని ప్రజలకు వివరిస్తామని మాజీ సిఎం, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల టైంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ అని ప్రచారం చేశారని, హామీల గ్యారంటీ బాండ్లు కూడా పంచారని తెలిపారు. అమలు చేయకపోతే చొక్కా పట్టుకోవాలని చెప్పారని, తొమ్మిది నెలల తరువాత బాబు చెప్పినవన్నీ మోసాలేనని తేలిపోయిందని అన్నారు. కూటమి ప్రభుత్వం సుమారు రూ.1.45 లక్షల కోట్ల అప్పులు చేశారని, వీటిల్లో బడ్జెటరీ అకౌంట్ అప్పులే రూ.80,887 కోట్లు ఉన్నాయన్నారు. అమరావతి పేరుతో రూ.52 వేల కోట్ల అప్పులు చేస్తున్నారని, వాటిల్లో ఇంకా కొన్ని రావాల్సి ఉందని అన్నారు. ఇవి కాకుండా మార్క్‌ఫెడ్, సివిల్ సప్లయి ద్వారా రూ.8 వేల కోట్లు, ఎపిఎండిసి ద్వారా ఐదువేల కోట్లు అప్పు

చేశారని తెలిపారు. హడ్కో అప్పు కూడా తీసుకుంటున్నారని ఇన్ని అప్పులు చేసినా సంక్షేమ పథకాలన్నీ ఎత్తేశారని పేర్కొన్నారు. తీసుకొచ్చిన అప్పులు ఎవరి జేబుల్లోకి పోతున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ హామీ అమలు జరగలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే ఐఆర్ ప్రకటిస్తామని, పిఆర్‌సి వేస్తామని చెప్పి ఉన్న పిఆర్‌సి ఛైర్మన్‌తో రాజీనామా చేయించారని తెలిపారు. ఐఆర్ ప్రకటించలేదని అన్నారు. కొత్తగా ఉద్యోగాలూ లేవని, వలంటీర్లను మోసం చేశారని, 21.50 లక్షల మంది వలంటీర్లను, బేవరేజస్‌లో 18 వేలమందిని తొలగించారని పేర్కొన్నారు. మద్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి కమీషన్లు తీసుకుంటున్నారని, గ్రామాల్లో ఎమ్మెల్యేలు బెల్టుషాపులకు వేలం పెడుతున్నారని మిగతా 7లో

సముద్రంలో మత్స్యకారుడు గల్లంతు

ప్రజాశక్తి- చీరాల (బాపట్ల జిల్లా)

సముద్రంలో చేపల వేటకు వెళ్లిన బాపట్ల జిల్లా చీరాల మండలం వాడరేవుకు చెందిన మత్స్యకారుడు గల్లంతయ్యారు.

ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనకు సంబంధించి తోటి మత్స్యకారుల కథనం ప్రకారం... ఒసిపల్లి రమణ తోటి మత్స్యకారులతో కలిసి వాడరేవు వద్ద సముద్రంలో చేపల వేటకు ఆదివారం వెళ్లారు. ఈ క్రమంలో రాత్రి కావడంతో బోటులోనే నిద్రపోయారు. సోమవారం ఉదయం రమణ కనిపించకపోవడంతో తోటి మత్స్యకారులు సముద్రంలో గాలించారు. ఎంత వెతికినా ఆచూకీ కనిపించకపోవడంతో ఒడ్డుకు చేరి కుటుంబసభ్యులకు ఈ సమాచారం తెలియజేశారు. మరో మూడు పడవల్లో రమణ కోసం గాలించినా ఆచూకీ లభించలేదు. దీనిపై పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

- అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయీస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసన మండలికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎపి స్టేట్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయీస్ యూనియన్ పిలుపునిచ్చింది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి డివి రాఘవులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి వెంకటరామయ్య, కె సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో కోరారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తొలి నుంచి తమ ఆందోళనకు మద్దతు ఇస్తున్నారని వివరించారు. 2011లో 151 జిఒ అమల్లోకి తేవడంలో, 2019లో 36వ జిఒ జారీ కావడంలో తోడ్పడ్డారని పేర్కొన్నారు. పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు అవసరమని తెలిపారు. వీరి గెలుపునకు సిఐటియు, యుటిఎఫ్ తదితర ప్రజా సంఘాలన్నీ పనిచేస్తున్నాయని వివరించారు.

సంపూర్ణ మద్దతు : మోడల్ టీచర్స్ అసోసియేషన్

పిడిఎఫ్ అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు తెలిపింది. పెద్దల సభలో ప్రజల గొంతు వినిపించే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించేందుకు మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని ఆ సంఘం కన్వీనర్ పి చంద్రశేఖర్, కో-కన్వీనర్ ఎస్ బాలాజి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు 2007 నుంచి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిజాయతీగా కృషి చేశారని తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటూ, ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ, నిరాడంబరంగా ఉండే అభ్యర్థులను గెలిపించడం పట్టభద్రులు, ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

'కాకాణి'కి లభించని ఊరట

ప్రజాశక్తి-అమరావతి

కావలి, నెల్లూరు, వేదాయపాలెం పోలీసులు వేర్వేరుగా నమోదు చేసిన కేసుల్ని కొట్టేయాలంటూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దాఖలు చేసిన కేసులో పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను 3 వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ బివిఎల్ఎన్ చక్రవర్తి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈలోగా అరెస్టు కాకుండా ఉత్తర్వులు జారీ చేయాలన్న పిటిషనర్ తరపున న్యాయవాది వినతిని తిరస్కరించారు. కావలి, బోగోలు మండలం, కోళ్లదిన్నెలో టిడిపి నేతలతో జరిగిన గొడవల్లో వైసిపి వర్గీయులు గాయపడ్డారు. ఆస్పత్రిలో ఉన్న బాధితులను పిటిషనర్ కాకాణి పరామర్శించాక మీడియాతో మాట్లాడుతూ.. చేసిన వ్యాఖ్యలపై టిడిపి నేత వి ప్రసన్న కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. టిడిపి నేతలను విడిచిపెట్టేది లేదని చెప్పడాన్ని తీవ్రంగా తప్పుపడుతూ కేసు పెట్టారు.

కోనేరు సత్యనారాయణకు ఊరట

ప్రజాశక్తి-అమరావతి

సిబిఐ నమోదు చేసిన కేసులో కోనేరు లక్ష్మయ్య ఫౌండేషన్ (కెఎస్ఇఎఫ్) ప్రెసిడెంట్ కోనేరు సత్యనారాయణకు గురువారం హైకోర్టులో వెసులుబాటు లభించింది. 2 వారాలపాటు సత్యనారాయణపై కఠిన చర్యలేవీ తీసుకోవద్దని సిబిఐని ఆదేశించింది. నమోదైన సెక్షన్లు పరిశీలిస్తే అభియోగాలు నిరూపణ అయితే, ఏడేళ్ల కంటే తక్కువ శిక్ష పడేవేనని చెప్పింది. విచారణను ఈ నెల 13కు వాయిదా వేస్తూ జస్టిస్ కె శ్రీనివాసరెడ్డి మధ్యంతర ఆదేశాలిచ్చారు. కెఎల్ వర్సిటీకి ఏం గుర్తింపు కోసం నేషనల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) టీమ్‌కు ముడుపులు ఇచ్చారంటూ కోనేరు సత్యనారాయణ ఇతరులపై సిబిఐ కేసు నమోదు చేసింది. కొందరిని సిబిఐ అరెస్ట్ కూడా చేసింది. ఈ నేపథ్యంలో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సత్యనారాయణ దాఖలు చేసిన కేసులో ఊరట లభించింది. విచారణ ఈ నెల 19కి వాయిదా పడింది.

ఎఐ సవాళ్లపై 'ఫోర్త్‌వర్డ్స్' రౌండ్‌టేబుల్‌లో చర్చ

హైదరాబాద్ : గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జిసిసి) విలువ పెంపులో ఎఐ పాత్ర, రెండవ తరం ఎఐలో సవాళ్లు, అవకాశాలపై 'ఫోర్త్‌వర్డ్స్' జిసిసి రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించారు. దీన్ని హైదరాబాద్‌లో ఎఐ ఇంజనీరింగ్ సంస్థ గాలెంట్ నిర్వహించింది. మొత్తం 60 మంది జిసిసి లీడర్లు, 12కి పైగా ఫార్చ్యూన్ 200, 25కి పైగా ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 5 లక్షలకుపైగా ఉద్యోగులను నిర్వహిస్తున్న వారు, ప్రధాన పరిశ్రమ రంగాలన్నింటినుండి ఈ సమావేశంలో భాగమయ్యారని గాలెంట్ వర్గాలు తెలిపాయి. దీనికి కాగ్నిజెంట్ మాజీ సిఇఒ ఫ్రాన్సిస్కో డిసౌజా, థాట్‌లింక్స్ చీఫ్ సుబీత్ చాబ్రియా, గాలెంట్ సిఇఒ అశ్విన్ భరత్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రెవెచర్ హాజరై ఎఐలోని అవకాశాలు, సవాళ్లపై మాట్లాడారు.

2027 ఫిబ్రవరికి పోలవరం

- పలు విద్యుత్ ప్రాజెక్టులకు ఆమోదం
- మంత్రివర్గ సమావేశ నిర్ణయాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టును 2027 ఫిబ్రవరి 27వ తేదీనాటికి పూర్తిచేయాలని రాష్ట్ర మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు మంత్రివర్గ నిర్ణయాలను వివరించారు. పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ధరల సర్దుబాటుకు సంబంధించి జారీ చేసిన 62వ నెంబర్ జిఒను పరిగణలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద చేపట్టే దాదాపు 50 హౌసింగ్ కాలనీల్లో అన్ని మౌలిక వసతుల కల్పనతో పాటు సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కూడా నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా ఇంధన శాఖ ప్రతిపాదించిన పంప్డ్‌స్టోరేజ్ ప్రాజెక్టు(పిఎస్‌పి), సోలార్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మహిళ, ఎస్సి,బిసి,వికలాంగ వర్గాలకు 35శాతం ఇచ్చే సబ్సిడీని 45శాతం పెంచడంతో పాటు గరిష్టంగా రూ. 75లక్షల వరకు వర్తింపచేస్తూ పారిశ్రామిక పాలసీకి సవరణలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం కొత్త ప్రాజెక్టులకు మాత్రమే వర్తిస్తుందని వివరించారు. ఎంఎస్ఎంఇడిపిలో యూనిట్ విద్యుత్‌కు ఇచ్చే సబ్సిడీని ఐదేళ్ల వరకు రూ.1.50లకు అందించేలా నిర్ణయించామన్నారు. రాష్ట్ర జిఎస్టి రీయింబర్స్‌మెంట్

మంత్రి మండలి నిర్ణయాలను మీడియాకు వివరిస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి

ప్రోత్సాహకాలు ఐదేళ్ల వరకు ఇస్తామన్నారు.

పరిశ్రమలకు ప్రోత్సహకాలు

స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపిబి) సమావేశం సిఫార్సుల ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన్నట్లు పేర్కొన్నారు. కోరమాండల్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్, ఇంఎసి (కొప్పర్తి), ఎలీప్ కంపెనీలు కోరిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామని చెప్పారు. సిఆర్‌డిఎ పరిధిలోని కాంట్రాక్ట బిడ్ సామర్థ్యం పెంపు కోసం చేసిన ప్రతిపాదనలకు ఆమోదించామని చెప్పారు.

రెవెన్యూ వివాదాలు ఆర్‌డిఓకు

రెవెన్యూ వివాదాల పరిష్కారానికి అప్పిలేట్ ఆథారిటీ జిల్లా రెవెన్యూ అధికారి(డిఆర్‌వో) నుంచి రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్‌డివో)కు మార్చేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.జిల్లాలో ఉండే రెవెన్యూ వివాదాలను ఒక్క అధికారే పరిష్కరించాలంటే ఆలస్యమవుతుందన్నారు. 2014-19 మధ్యకాలంలో రాష్ట్రంలో నీరుచెట్టు కార్యక్రమం కింద చేపట్టిన పనుల పెండింగ్ బిల్లులకు ఆమోదం తెలిపామన్నారు. ఈ పనుల తనిఖీ, నీరు చెట్టు అమలు చేసిన 386మంది ఇంజనీర్లపై క్రమశిక్షణా చర్యలను ఉపసంహరించినట్లు వెల్లడించారు.

మరికొన్ని నిర్ణయాలు

.రిజిస్ట్రేషన్, స్టాంపుల విభాగంలో పత్రాల నమోదు కోసం డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రవేశపెట్టేందుకు ఆమోదం.

.చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో తిరుపతి జిల్లా తమ్మినపట్నంలో ఉన్న రైతులకు కొన్ని షరతులతో ఎకరానికి రూ.8లక్షల చొప్పున పరిహారం అందించేందుకు నిర్ణయం.

.ఎపి నాలెడ్జ్ సొసైటీ, కెపాసిటీ బిల్డింగ్ పాలసీ-2025 ముసాయిదాకు ఆమోదం.

తిరుమల తిరుపతి దేవస్థానం(టిటిడి)లో పోటు వర్కర్లను సూపర్‌వైజర్లుగా పెంచేందుకు నిర్ణయం

మంత్రిమండలి ఆమోదం తెలిపిన విద్యుత్ ప్రాజెక్టులు

కంపెనీ పేరు	ప్రాంతం	సామర్థ్యం
మేఘా ఇంజనీరింగ్	చింతలకుంట,అన్నమయ్య	2000మెగావాట్లు(పిఎస్‌పి)
నవయుగ	చిట్టంవలస, అల్లూరి సీతారామరాజు	1500 మెగావాట్లు(పిఎస్‌పి)
టాటా పవర్	గంగవరం, అనంతపురం	400 మెగావాట్లు(సోలార్)
ఎస్ఇఇఎల్	కడప, నంద్యాల	300మెగావాట్లు(సోలార్)

రూ.కోటి దాటిన భద్రాద్రి రామయ్య ఆదాయం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆదాయం రూ.కోటి దాటింది. చివరిసారిగా డిసెంబర్ 30వ తేదీన రామయ్య హుండి లెక్కింపు చేపట్టగా, 37 రోజుల తర్వాత గురువారం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఆలయ ఆవరణలోని చిత్రకోట మండపంలో ఎల్ రమాదేవి నేతృత్వంలో లెక్కింపు చేపట్టారు. ముక్కోటి అధ్యయనోత్సవాలు, సంక్రాంతి సెలవుల సందర్భంగా భారీగా సందర్శకులు రామయ్య దర్శనానికి వచ్చారు. కానుకల రూపంలో హుండీలో రూ.1,13,23,178.00, 109 గ్రాముల బంగారం, 895 గ్రాముల వెండిని రామయ్యకు చెల్లించుకున్నారు. వీటితోపాటు రామయ్యకు విదేశీ కరెన్సీ సైతం భారీగా రాగా, యూఎస్ డాలర్లు 298, సింగపూర్ 155 డాలర్లు, యూఏఈ కరెన్సీ 20, ఆస్ట్రేలియా 85 డాలర్లు, 45 యూరోస్, కెనడా 20 డాలర్లు, విదేశీ నగదును సందర్శకులు సమర్పించారు.

కానోయింగ్‌లో గాయత్రికి స్వర్ణం

- 38వ జాతీయ క్రీడల రిజల్ట్

డెహ్రాడూన్: కానోయింగ్(వాటర్ స్పోర్ట్స్)లో ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా నాగాయలంకకు చెందిన నాగిడి గాయత్రి స్వర్ణ పతకంతో మెరిసింది. గురువారం జరిగిన కానోయింగ్ కె-1 స్లాలోమ్ ఈవెంట్‌లో గాయత్రి బంగారు పతకాన్ని చేజిక్కించుకుంది. నాగాయలంక గ్రామానికి చెందిన మత్స్యకార కుటుంబానికి చెందిన గాయత్రి చిన్నప్పటినుంచే క్రీడలపట్ల ఆసక్తి కనబర్చేది. తొలుత తైక్వాండో క్రీడపట్ల ఆసక్తి పెంచుకున్నా.. ఆ తర్వాత కానోయింగ్‌లో అద్భుత ప్రదర్శనను కనబర్చి జాతీయ క్రీడలకు ఎంపికై బంగారు పతకంతో సత్తా చాటింది.

జనగణనలో జాప్యం

- శ్రద్ధ చూపని మోడీ సర్కారు
- 2021లో జరగాల్సి ఉన్నా.. వాయిదాలతో ఆలస్యం చేస్తున్న కేంద్రం

భారత్‌లో సాధారణంగా ప్రతి పదేళ్లకూ ఒకసారి జనాభా లెక్కలు జరగాలి. చివరగా జనగణన 2011లో జరిగింది. ఆ జనాభా లెక్కలనే ప్రభుత్వం ఇప్పటికీ వినియోగిస్తున్నది. దీనిని బట్టి 2021లో జనగణన జరగాల్సి ఉన్నది. అయితే, కరోనా పరిస్థితుల నేపథ్యంలో కేంద్రంలోని మోడీ సర్కారు జనాభా లెక్కలను అటకెక్కించింది. ఇప్పటికీ 2011 జనాభా లెక్కలతోనే ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సరిపుచ్చుతున్నది. అయితే, దీనిపై సామాజిక కార్యకర్తలు, నిపుణులు విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దకాల జనగణన జరగకపోవటంతో దేశంలోని ఎందరో పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ లెక్కల్లోకి రాలేకపోతున్నారనీ, దీంతో వారు తీవ్రంగా నష్టపోతున్నారని అంటున్నారు.

న్యూఢిల్లీ : భారత్‌లో జనాభా లెక్కల ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంతో దాని ప్రభావం పలు అంశాలపై పడుతున్నది. జనన, మరణాలపై పలు కీలక నివేదికలు 2020 నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. రెండు కీలక నివేదికలను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గత ఐదు సంవత్సరాలుగా విడుదల చేయలేదు. ముఖ్యంగా, 'పౌర నమోదు వ్యవస్థ ఆధారంగా భారతదేశ కీలక గణాంకాలు', 'మరణ కారణ వైద్య ధృవీకరణ నివేదిక' లు చివరిగా 2020 సంవత్సరానికి విడుదలయ్యాయి. దేశంలో పౌర నమోదు వ్యవస్థ నివేదిక కీలక గణాంకాలు చాలా కీలకం. ఇది ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, కుటుంబ నియంత్రణ, తల్లి, శిశువు ఆరోగ్యం, విద్యకు సంబంధించిన పలు కార్యక్రమాలను ప్రణాళిక చేయటంలో ముఖ్యపాత్రను వహిస్తుందని నిపుణులు చెప్తున్నారు. అయితే, ఆ రెండు కీలక నివేదికలు లేని కారణంగా దాని ప్రభావం దేశ ప్రజల మీద పడుతుందని అంటున్నారు.

విడుదల కాని ఎన్సీఆర్బీ నివేదిక

జనగణనలేమి దేశంలోని పలు కీలక విభాగాల పైనా పడింది. 2023 సంవత్సరానికి గానూ నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (ఎన్సీఆర్బీ).. భారత్‌లో వార్షిక నేర నివేదికను ఇంకా విడుదల చేయకపోవటం గమనార్హం. 2023లో కేంద్రం జననాలు, మరణాల నమోదు(సవరణ చట్టం)ను అమలు చేసింది. దీని ప్రకారం.. ఆ ఏడాది అక్టోబర్ 1 నుంచి దేశంలో జరిగే అన్ని జననాలు, మరణాలను ఒక సెంట్రల్ పోర్టల్ ద్వారా డిజిటల్‌గా నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే, జనగణన జరగని కారణంగా కేంద్రం వాస్తవ గణాంకాలను పొందలేదని విశ్లేషకులు అంటున్నారు.

కులగణనకు పెరిగిన డిమాండ్..
లెక్క చేయని మోడీ సర్కారు

2020-21లో నిర్వహించాల్సిన జనగణన తొలుత కరోనా మహమ్మారి కారణంగా ఆలస్యమైంది. అయితే, అదే తరుణంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్షాల నుంచి 'సామాజిక న్యాయం' డిమాండ్ వినిపించింది. అంటే, దేశంలో కులాలవారీగా జనగణను నిర్వహించాలని పట్టుబట్టాయి. ఎన్నికల్లో, పార్లమెంటులోనూ తమ గళాన్ని వినిపించాయి. దీంతో కులగణన డిమాండ్ ప్రాధాన్యతను సంతరించుకున్నది. హిందూత్వ ఎజెండాతో రాజకీయాలు చేసే బీజేపీకి.. ఇష్టం లేదు. దీంతో జనగణన ప్రక్రియను కేంద్రం నిలిపివేసింది.

ఈ ఏడాదీ లేనట్టే..!

మోడీ సర్కారు ఈ ఏడాది కూడా జనాభా లెక్కలను జరిపేలా లేదని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. జనాభా గణనను జరపాలంటే.. గతేడాది నవంబర్‌లోనే ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసి ఉండాలని చెప్తున్నారు. అలాగే, కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు జరగకపోవటాన్ని కూడా వారు ఎత్తిచూపుతున్నారు. "దేశంలో జనాభా కూర్పు, జనాభా మార్పులను అర్థం చేసుకోవటానికి కొత్త జనాభా గణన చాలా అవసరం" అని మద్రాసు విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ పాపులేషన్ స్టడీస్ హెడ్ ఇంచార్జ్ డి. సత్యవన్ అన్నారు. దేశంలో డేటా లేకుండా విధానాల అమలు జరుగుతున్నదని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైగ్రేషన్ అండ్ డెవలప్‌మెంట్ చైర్మెన్ ఎస్.ఇరుదయ రాజన్ తెలిపారు.

విశ్వవిద్యాలయాల్లో యుజిసి జోక్యం తగదు

యుజిసి మార్గదర్శకాలు-2025పై మేధావులతో సదస్సు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తినీ, రాష్ట్ర విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తినీ, తెలంగాణ రాష్ట్ర విద్య, సాంస్కృతిక హక్కులను పరిరక్షించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) మార్గదర్శకాలను-2025' వ్యతిరేకించాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న వైఖరికి తెలంగాణ విద్యా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రముఖ విద్యావేత్తల సదస్సు మద్దతునిస్తూ తీర్మానం చేసింది. 'యుజిసి నిబంధనలు-రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో జోక్యం' అనే అంశంపైన తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అధ్యక్షతన హైదరాబాద్‌లో గురువారం ప్రముఖ విద్యావేత్తలతో సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. యుజిసి తన అధికారాల పరిధిని దాటి సిఫారసులు చేస్తున్నదని ఆక్షేపించారు. హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయం విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య తర్వాత దేశవ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయాల్లో పరిస్థితులపై పెద్దఎత్తున చర్చ జరిగిందని, ఆ తర్వాత ఢిల్లీ జెఎన్‌యు విశ్వవిద్యాలయ విద్యార్థి కన్నయ్య కుమార్‌పై కేసు నమోదవ్వడం, జెఎన్‌యు దేశ ద్రోహులను ఉత్పత్తి చేస్తున్నట్లుగా ఆరోపణలు చేయడం, దీనిపైన దేశ వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో పెద్ద ఎత్తన నిరసనలు వ్యక్తమవ్వడం లాంటి పరిణామాలు జరిగాయన్నారు. విశ్వవిద్యాలయాల ఆర్థిక అవసరాలు తీర్చేందుకే యుజిసి ఏర్పడిందనీ, కానీ యూనివర్సిటీలను ఆదేశించేందుకు లేదా యూనివర్సిటీలలో నిర్ణయాలు చేసేందుకు కాదని వివరించారు. వైస్ ఛాన్సలర్లు యూనివర్సిటీలో భాగం కాదని, అలాంటప్పుడు యూనివర్సిటీల్లో సబార్డినేట్ల కోసం ఏర్పడిన యుజిసి వినిల నియామక ప్రక్రియపై ఏ విధంగా సిఫారసు చేస్తుందని ఆయన ప్రశ్నించారు. సబార్డినేట్ లెజిస్లేషన్‌కు సంబంధించి రాజ్యాంగంలో పరిమితులు ఉన్నాయని వివరించారు. ఛాన్సలర్లు, వైస్ ఛాన్సలర్లు యూనివర్సిటీలో భాగం కాదని, వారు అధికారులు మాత్రమేనని తెలిపారు. దేశంలో 1,800 యూనివర్సిటీలు ఉండగా, వీటి నుంచి ప్రతి ఏటా 3.5 మిలియన్ల మంది గ్రాడ్యుయేట్లు బయటికి వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని యుజిసి మార్గదర్శకాలను తీవ్రమైన సమస్యను గమనించాలన్నారు.

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాలలో స్వేచ్ఛ ఉండాలనీ, యుజిసి జోక్యం తగ్గాలని డిమాండ్ చేశారు. యుజిసి కేవలం గ్రాంట్స్ ఇవ్వడానికి మాత్రమే పరిమితం కావాలనీ, కానీ ప్రస్తుతం ఎందుకు యూనివర్సిటీలలో జోక్యం చేసుకుంటుందని విమర్శించారు. ఎందుకు పాలసీలను మారుస్తోందని ప్రశ్నించారు. గవర్నర్లు కేంద్ర రాజకీయాలకు అనుగుణంగా పని చేస్తారనీ, అలాంటప్పుడు వినిల నియామకాన్ని గవర్నర్లకు అప్పగించడం ఏమిటని నిలదీశారు. ఏ దేశంలోనైనా, ఎవరైనా ఎప్పటికప్పుడు విద్య అర్హతలను పెంచుతారని, వినిల నియామక అర్హతను తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విశ్వవిద్యాలయాల్లో జోక్యం చేసుకోవద్దని సూచించారు.

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ మాట్లాడుతూ.. యుజిసి మార్గదర్శకాలు విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తికి గొడ్డలిపెట్టుగా అభివర్ణించారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడాల్సిన యుజిసినే విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బకొట్టేందుకు ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. ఒక రాజకీయ పార్టీ అభిప్రాయాల మేరకే కేంద్ర విశ్వవిద్యాలయాల్లో నియామకాలు జరుగుతున్నాయనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయన్నారు. విశ్వవిద్యాలయాల్లో భావసంఘర్షణకు ఎంత అవకాశం ఉంటే దేశానికి అంత మంచిదని తెలిపారు. ప్రొఫెసర్ శాంతిస్వరూప్ మాట్లాడుతూ విశ్వ విద్యాలయాల నుంచి వస్తున్న మేధావి వర్గంతో ప్రభుత్వం ఇబ్బందిపడుతోందనీ, అందుకే ఆ వర్గం లేకుండా యుజిసీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. యుజిసి చట్టాలు చేయదనీ, కానీ ఇలా మార్గదర్శకాలు విశ్వవిద్యాలయాలపై రుద్దడం ఏమిటని ప్రశ్నించారు. ప్రొఫెసర్ డి.నర్సింహారెడ్డి, ప్రొఫెసర్ రమామేల్కోట, ప్రొఫెసర్ మురళీమనోహర్, ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ పద్మజా షా, ప్రొఫెసర్ తిరుపతిరావు, తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ మాట్లాడారు. యుజిసి మార్గదర్శకాలను అమలు చేస్తే భవిష్యత్ రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, అఘోరాలు కూడా వినిలుగా మారే ప్రమాదం ఉన్నదన్నారు. యుజిసి ముసాయిదా నిబంధనలకు ఒక నెల గడువు మాత్రమే ఉండటంతో ముందుగా ఆ సదస్సును నిర్వహించినట్లు వివరణ ఇచ్చారు.



దీక్షల్లో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్మికులు

విశాఖ ఉక్కుపై ప్రభుత్వాల నాటకాలు

- సిఐటియు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాటకాలు ఆడుతున్నాయని, వాటిని కట్టిపెట్టి ప్లాంట్ ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలని సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రామారావు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1456వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నాయకులు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు కర్మాగారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్ రూ.38,684 కోట్లు అప్పుల్లో ఉన్నట్లు ఉక్కు శాఖ మంత్రి చెబుతున్నారని, ఆ అప్పులకు కారణం ముడి ఇనుప ఖనిజాన్ని బయట మార్కెట్‌లో కొనుగోలు చేయడమేనని తెలిపారు. సొంత గనులను స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించడం ద్వారా సమస్య పరిష్కారమవుతుందని ఉక్కు నిపుణులు చెబుతున్నా కేంద్ర ప్రభుత్వ చెవికెక్కడం లేదన్నారు. 31 లక్షల టన్నుల హాట్ మెటల్‌ను రికార్డు స్థాయిలో ఉత్పత్తి చేసిన స్టీల్ కార్మికులకు ఐదు నెలలుగా పూర్తి స్థాయిలో జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికుల జీవన శైలిని దెబ్బతీస్తున్న స్టీల్ యాజమాన్యం వైఖరిని గుర్తింపు సంఘం ప్రశ్నించాలని కోరారు. ప్లాంట్ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం మరింత ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాలతో ప్లాంట్‌ను కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కె.గంగాధర్, భానుమూర్తి, జగ్గారావు, రామ్మోహన్ కుమార్, విజయ్ కుమార్, కె.సత్యనారాయణ, డిసిహెచ్.వెంకటేశ్వరరావు, కె.అప్పారావు పాల్గొన్నారు.

ఐదేళ్లలో అరబస్తా సిమెంటు వాడలేదు

- హంద్రీనీవాపై సమీక్షలో మంత్రి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి పాలనలో హంద్రీనీవా ప్రాజెక్టుకు అరబస్తా సిమెంటు కూడా ఖర్చు చేయలేదని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం విజయవాడ ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో ప్రాజెక్టు ప్రాంత అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. హంద్రీనీవ

దుర్గగుడి సిబ్బందిపై చర్యలు

- ఇద్దరు శాశ్వత ఉద్యోగులు సస్పెన్షన్
- ముగ్గురు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది తొలగింపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)

విజయవాడ కనకదుర్గ దేవస్థానంలో ఐదుగురి సిబ్బందిపై వేటు పడింది. ఇంద్రకీలాద్రిపై ఐదుగురు సిబ్బంది అనధికారికంగా విఐపి దర్శనాలు చేయించి తమ సొంత ఖాతాలో నగదు జమచేసుకుంటున్నట్లు తేలడంతో ఆలయ కార్యనిర్వాహణాధికారి రామచంద్రమోహన్ చర్యలు తీసుకున్నారు. ఇద్దరు శాశ్వత ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ముగ్గురు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వతంగా తొలగించారు. ఇటీవల ఇంద్రకీలాద్రిపై ఇఒ జరిపిన తనిఖీల్లో ఒకరిని పట్టుకున్నారు. ఈ సంఘటనపై పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. ఇఒ కూడా అంతర్గత విచారణ జరిపారు. ఈ నేపథ్యంలో చర్యలకు ఉపక్రమించారు. ఈ ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు జరిపి మరికొంత మందిపై చర్యలు తీసుకొనే యోచనలో అధికారులు ఉన్నట్లు తెలిసింది. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇఒ హెచ్చరించారు.

సంక్షోభంలో స్పిన్నింగ్ మిల్లులు

- భారంగా మారిన విద్యుత్ ఛార్జీలు
- తెలంగాణ తరహా రాయితీలు అవసరం అంటున్న నిర్వహకులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో స్పిన్నింగ్, జిన్నింగ్ పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకుంది. గత కొంత కాలంగా విద్యుత్ ఛార్జీల భారంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో ఏర్పడిన ఒడిదుడుకుల వల్ల మిల్లుల నిర్వహణ భారంగా మారింది. మిల్లుల నిర్వహకులకు గత ఆరేళ్లుగా విద్యుత్ మినహాయింపులు రావడం లేదు. ఒకప్పుడు అభివృద్ధి పథంలో ఉన్న ఎపి స్పిన్నింగ్ పరిశ్రమ ఇపుడు పతనం అంచుకు చేరుతోంది. 2003లో కేవలం రెండు లక్షల స్పిండిల్స్‌తో ప్రారంభం అయిన ఈ పరిశ్రమ 2013 నాటికి 35 లక్షల స్పిండిల్స్‌కు విస్తరించింది. 12 లక్షల మంది ప్రత్యక్షంగా మరో లక్ష మందికి పరోక్ష ఉపాధిని ఈ పరిశ్రమ కల్పించింది. ముడి పత్తి లభ్యత, తక్కువ విద్యుత్ వ్యయం, పరిశ్రమ అభివృద్ధికి పాలకుల ప్రోత్సాహం ఉండం వల్ల పదేళ్ల క్రితం వరకూఈ పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక భూమిక పోషించింది. పాలకుల విధానాల కారణంగా గత దశాబ్దకాలంలో ఈ పరిశ్రమ దశలవారీగా క్షీణతకు చేరుకుంది.

2012-13 నాటికి విద్యుత్ సంక్షోభం సమయంలో పరిశ్రమకు తొలిసారిగా సవాళ్లు ప్రారంభమయ్యాయి. విద్యుత్ సరఫరాలో 50 శాతం కోత పెట్టడం వల్ల ఉత్పత్తిలో

అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. 2014లో అప్పటి ప్రభుత్వం రూ.1500 కోట్ల రాయితీలను ప్రకటించినా ఇప్పటి వరకు నిధులు విడుదల చేయలేదు. 2019కు ముందు యూనిట్‌కు రూ.ఆరు చెల్లిస్తుండగా 2019-24 మధ్య కాలంలో యూనిట్ విద్యుత్‌కు రూ.10 చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాజాగా ఎన్నికల తరువాత విద్యుత్ ఛార్జీల భారం మరింత పెరిగింది. ట్రూ అప్, ఎఫ్ పిసిసిఎ ఛార్జీలతో కలిసి యూనిట్‌కు రూ.12 చెల్లించాల్సి వస్తోంది. విద్యుత్ భారంతో పాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వస్త్ర పరిశ్రమపై రూ.212 కోట్ల పన్నుల భారం మోపారు. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధ వాతావరణం వంటి ఇతర కారణాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా పత్తి ఉత్పత్తులకు డిమాండ్ తగ్గింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 40 శాతం మిల్లులు మూతపడ్డాయి. మరో 10 నుంచి 15 శాతం వరకు మిల్లులు నష్టాల బాటలో ఉన్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పరిశ్రమకు ప్రోత్సాహం కొరవడింది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం నుంచి సబ్సిడీ బకాయిలు విడుదల కాలేదు.

విద్యుత్ సుంకాలను తగ్గించాలి
- ఎపి టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోటిరావు

స్పిన్నింగ్, జిన్నింగ్ మిల్లులకు భారంగా మారిన విద్యుత్ సుంకాలను తగ్గించాలి. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా టెక్స్‌టైల్స్ పరిశ్రమకు యూనిట్ రూ.రెండు చొప్పున విద్యుత్ రాయితీ ఇవ్వాలి. 2019 నుంచి 2024 మధ్య కాలంలో విద్యుత్ రంగంలో జరిగిన అనుబంధ విధానాలను సమీక్షించి పెంచిన విద్యుత్ ఛార్జీల నుంచి టెక్స్‌టైల్ పరిశ్రమకు మినహాయింపు కావాలి. గుజరాత్, మహారాష్ట్ర, బీహార్, ఒడిశా తదితర రాష్ట్రాల్లో ఉన్న విద్యుత్ విధానాలు, సబ్సిడీలను అమలు చేయాలి. తక్షణం ప్రభుత్వం స్పందించిన టెక్స్‌టైల్ పరిశ్రమను కాపాడటానికి కృషి చేయాలి.

11, 12న మన్యం బంద్‌కు మద్దతు

- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

1/70 చట్టాన్ని సవరించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ నెల 11, 12 తేదీల్లో జరిగే రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర ప్రకటించారు. విశాఖ కంచరపాలెంలోని సిఐటియు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖిలపక్ష ప్రజా సంఘాలు ఆధ్వర్యాన 48 గంటల పాటు జరిగే మన్యం బంద్ విజయవంతానికి తమ సంఘం ఆధ్వర్యాన ఈ నెల 10న అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు, బైకు ర్యాలీలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డంగా ఉందంటూ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యపట్ల టిడిపి కూటమి ప్రభుత్వ విధానం ఏమిటో ప్రకటించాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ అరకు, పాడేరు, చింతపల్లి, రంపచోడవరం, పార్వతీపురం, జీలుగుమిల్లి తదితర ప్రాంతాల్లో బినామీ పేర్లతో లాడ్జీలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, రిసార్టుల నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయని వెల్లడించారు. ఇక చట్టాన్ని సవరిస్తే ఆదివాసీల భూములకు, అడవికి రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అల్లూరి జిల్లా చింతపల్లి వద్ద ఎర్రవరం, పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, అనకాపల్లి జిల్లా చింతలపూడి వద్ద హైడ్రో ప్రాజెక్టుల కోసం, ఏలూరు పరిధిలోని జీలుగుమిల్లి మండలం వంకాయవారిపాలెం వద్ద ఆయుధ కర్మాగారం నిర్మాణానికి 1/70 చట్టాన్ని ఉల్లంఘించి ఒప్పందం చేసుకుని, వేల ఎకరాల భూములను, అడవిని ధారాదత్తం చేస్తున్నారని తెలిపారు. ఆదివాసీ చట్టాల రక్షణ విషయంలో బాధ్యతగా ఉండాల్సిన అసెంబ్లీ స్పీకర్ చట్టాలను సవరించాలని ప్రకటించడాన్ని ఆదివాసీ సమాజం వ్యతిరేకిస్తోందన్నారు. విలేకర్ల సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కె చిట్టిబాబు, విశాఖ నగర నాయకులు ఎస్ దామోదర్ పాల్గొన్నారు.

కేంద్ర నిధులపై శ్వేతపత్రం ఇవ్వండి

- ముఖ్యమంత్రికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రం నుంచి 2024-25 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై శ్వేతపత్రం ఇవ్వాలని ముఖ్యమంత్రికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ లేఖ రాశారు. లేఖను గురువారం మీడియాకు విడుదల చేశారు. ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కోతలు పడినట్లు ఆర్థికశాఖ అధికారులు చెప్పినట్లు తెలుస్తోందని, 2023-24కు గతేడాది కేంద్రం నుండి జనవరి వరకు రూ.59,146 కోట్లు రాగా, 2024-25 సంవత్సరానికి రూ.55,822 కోట్లు మాత్రమే వచ్చినట్లు ఆర్థికశాఖ తేల్చిందని పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రం నుండి ఎపికి రావాల్సిన నిధుల్లో ఈ ఏడాది రూ.3,324 కోట్లు తగ్గిన మాట వాస్తవమా కాదో చెప్పాలని లేఖలో కోరారు. 2024-25లో రాష్ట్రానికి కేంద్రం నుండి ఇబ్బడిముబ్బడిగా నిధులు విడుదల జరిగాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఊదరగొట్టగా ఎపికి కేంద్రం ఎంతో సహకరిస్తున్నదని సిఎం హోదాలో ఎన్నోసార్లు చెప్పారని లేఖలో ప్రస్తావించారు. దానికి విరుద్ధంగా ఎపికి కేంద్ర నిధుల విడుదలలో తగ్గుదల గురించి ఆర్థికశాఖ కుండబద్దలు కొట్టినట్లు వార్తలొస్తున్నాయని, వాస్తవాలు మభ్యపెట్టి ఎపికి రూ.3 లక్షల కోట్లు అందించామంటూ అమిత్ షా అబద్ధాలు పల్లించడం దుర్మార్గమని తెలిపారు.

ప్రముఖ వైద్యులు, సంఘ సేవకులు డాక్టర్ మారు కన్నుమూత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

డాక్టర్ జి.మారు (ఫైల్)

ప్రముఖ వైద్యులు, సామాజిక సేవకులు, నాస్తికోద్యమ నాయకులు డాక్టర్ జి మారు (80) గురువారం కన్నుమూశారు. ఆమెకు భర్త శ్రీహరి సుబ్రహ్మణ్యం, కుమారుడు డాక్టర్ ఓలాస్ గోరా ఉన్నారు. శ్రీహరి సుబ్రహ్మణ్యం కూడా ప్రముఖ సంఘ సేవకులే. ప్రముఖ సంఘ సేవకులు గోరా - సరస్వతీ గోరాల నాలుగో కుమార్తె డాక్టర్ మారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జి సమరంనకు ఆమె సోదరి. విజయవాడలో గత 55 ఏళ్లుగా వాసవ్య నర్సింగ్ హోమ్ ద్వారా సమరం, మారు ఇద్దరూ ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారు. ఆమె అనేక గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో సామాజిక సేవలందించారు. మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేశారు. వేలాది మంది పోలియో చిన్నారులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు, వేలాది మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు, నర్సింగ్ కోర్సులో వందలాదిమందికి ఉచిత శిక్షణ ఇచ్చారు. నాస్తికోద్యమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. విజయవాడలో జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. డాక్టర్ మారు కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను స్వేచ్ఛా గోరా ఐ బ్యాంకుకు దానం చేశారు. ఆమె మృతి సమయంలో భర్త, కుమారుడితోపాటు కోడలు డాక్టర్ సుదీప్తివర్ధన్, మనుమడు సాహస్ అక్కడే ఉన్నారు. మారు అంతిమయాత్ర శుక్రవారం విజయవాడ నాస్తికకేంద్రం నుండి ప్రారంభమవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. మారు భౌతికకాయాన్ని వందలాదిమంది అభిమానులు, పలువురు వైద్యులు సందర్శించి నివాళులర్పించారు.

పనులు చేసుకోవచ్చు, టెండర్లు పిలవచ్చు

- సిఆర్‌డిఎ విజ్ఞప్తికి ఇసి సమాధానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి పరిధిలో జరుగుతున్న పనులు చేసుకోవచ్చని, ఇప్పటికే ప్రాసెస్‌లో ఉన్న టెండర్లు పిలవవచ్చని ఎలక్షన్ కమిషన్ తెలిపింది. ఇటీవల కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో అక్కడ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో అమరావతిలో జరుగుతున్న పనులు, టెండర్ల ప్రక్రియపై అనుమతులివ్వాలని కోరుతూ సిఆర్‌డిఎ అధికారులు ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. ఇప్పటికే పనులు జరుగుతున్నాయని, టెండర్ల ప్రక్రియ మొదలైందని అందులో పేర్కొన్నారు. దీన్ని పరిశీలించిన ఎన్నికల సంఘం ప్రస్తుతం కొనసాగుతున్న పనులు చేసుకోవచ్చని తెలిపింది. అలాగే టెండర్ల ప్రక్రియ కూడా మొదలైన నేపథ్యంలో కొత్త టెండర్లు పిలవవచ్చని పేర్కొంది. ఇప్పుడు పిలిచే టెండర్లను ఎన్నికల కోడ్ ముగిసిన తరువాతే ఓపెన్ చేయాలని సూచించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం నుండి పట్టణాభివృద్ధిశాఖ, సిఆర్‌డిఎ అధికారులకు లేఖ అందింది.

న్యాయం కోసం నిండు గర్భిణీ ధర్నా

ప్రజాశక్తి-నల్లజర్ల (తూర్పుగోదావరి)

తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రహదారిపై నిండు గర్భిణీ ధర్నాకు దిగిన సంఘటన గురువారం తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం పోతవరంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఇటీవల పోతవరం గ్రామానికి చెందిన తానేటి హరిచంద్ర ప్రసాద్ ట్రాక్టర్ ఢీకొని మరణించారు. ఆ రోజు పెద్దల సమక్షంలో మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని ట్రాక్టర్ యజమాని హామీ ఇచ్చారు. సంఘటన జరిగి నాలుగు రోజులు కావస్తున్న ట్రాక్టర్ యజమాని ఎదురు తిరగడంతో గురువారం ప్రసాద్ భార్య రోడ్డుపై ధర్నాకు దిగారు.

ఆమెకు బంధువులు, గ్రామస్తులు మద్దతు తెలపడంతో రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. న్యాయం జరిగేలా చూస్తానని పోలీసులు హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

195 ఎర్రచందనం దుంగలు పట్టివేత

- ఎనిమిది మంది అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్టు

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం):

అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం కొమిటోని చెరువు వద్ద చేపట్టిన ఆకస్మిక తనిఖీలో భారీ మొత్తంలో ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. ఈ విషయాలను గురువారం విలేకరుల సమావేశం లో టాస్క్‌ఫోర్సు ఎస్పి శ్రీనివాస్ వెల్లడించారు. ఆయన వివరాల మేరకు... బుధవారం తెల్లవారుజామున అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం అన్నమయ్య డివిజన్, సానిపాయలో కొమిటోని చెరువు సమీపంలో కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా పారిపోయారు. వారిని వెంబడించి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి పది దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ స్మగ్లర్లు తమిళనాడుకు చెందిన వారుగా గుర్తించారు. స్మగ్లర్లను విచారించగా కర్ణాటక రాష్ట్రం హోస్సేట కటికినహళ్లి నీలగిరి తోటలో వారు దాచి ఉంచిన మరో 185 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా 195 దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి తెలిపారు. ఈ ఎర్రచందనం విలువ బహిరంగ మార్కెటులో దాదాపు రూ.4.20 కోట్లు ఉంటుందని వివరించారు. అక్రమ రవాణా వెనుక ఉన్న ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

నైపుణ్యాన్ని వెలికితేసే 'బాలోత్సవం'

- కర్నూలు కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు బాలోత్సవం చక్కటి వేదిక అని కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. పిల్లల పండుగ 4వ కర్నూలు బాలోత్సవం నగర శివార్లలోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాల వేదికగా గురువారం వేడుకగా ప్రారంభమైంది. తొలుత జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాలోత్సవం పతాకాన్ని బాలోత్సవం గౌరవాధ్యక్షులు, రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య ఎగురవేశారు. అనంతరం మాంటిస్సోరి విద్యాసంస్థల వ్యవస్థాపకులు కల్యాణమ్మ చిత్ర పటానికి నివాళులర్పించారు. రెండురోజులపాటు జరగనున్న బాలోత్సవంలో తొలిరోజు 22 రకాల సాంస్కృతిక, అకడమిక్ పోటీలు నిర్వహించారు. రెండోరోజు జానపద నృత్యం, విచిత్ర వేషధారణ, ఏక పాత్రాభినయం, జానపద గీతాలాపన, కోలాటం పోటీలు నిర్వహించనున్నారు. మొత్తంగా 57 పాఠశాలల నుంచి రెండు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. కర్నూలు బాలోత్సవం అధ్యక్షులు బడే సాహెబ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో కలెక్టర్ మాట్లాడారు. తమ పిల్లల్లోని నైపుణ్యాలను తల్లిదండ్రులు

భరతనాట్యం చేస్తున్న విద్యార్థిని, చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థులు

వెలికితీయాలని సూచించారు. తాను కృష్ణా జిల్లా కలెక్టర్‌గా ఉన్నప్పుడు అమరావతి బాలోత్సవంలో పాల్గొన్నట్లు గుర్తుచేసుకున్నారు. డిఇఒ శామ్యూల్ పాల్ మాట్లాడుతూ.. ఇది పిల్లలకు ఒక పండుగని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు మంచి వేదికని చెప్పారు. బాలోత్సవ కమిటీ రాష్ట్ర నాయకులు రామరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 30 పట్టణాల్లో బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలోత్సవం గౌరవాధ్యక్షులు జి.పుల్లయ్య మాట్లాడుతూ.. ఇలాంటి వేదికలను ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. క్లస్టర్ యూనివర్శిటీ డీన్ డాక్టర్ అక్తర్ భాను, ప్రయివేటు విద్యా సంస్థల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు పిబివి సుబ్బయ్య, కర్నూలు బాలోత్సవం కన్వీనర్ ధనుంజయ, ప్రధాన కార్యదర్శి జెఎన్.శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్‌ను కిడ్నాప్ చేసిన కౌన్సిలర్

- ఐదు గంటలకు పైగా చిత్రహింసలు

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు జిల్లా)

డబ్బుల కోసం ఓ కార్పెంటర్‌ను కౌన్సిలర్ కిడ్నాప్ చేసిన సంఘటన గుంటూరు జిల్లా తెనాలిలో గురువారం చోటు చేసుకుంది. అతని చెర నుంచి తప్పించుకున్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తెనాలి స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో నివాసం ఉండే 33వ వార్డు కౌన్సిలర్ మొగల్ రహమత్ బేగ్ తొలుత టిడిపి నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికై రెండో దఫా వైసిపి నుంచి గెలుపొందారు. ఆయన ప్రయివేట్ పంచాయితీలు, బెట్టింగులు, బెదిరింపులకు పాల్పడుతుండేవారు. ఈ క్రమంలో పట్టణానికి చెందిన కార్పెంటర్ షేక్ మస్తాన్‌వలిని బుధవారం సాయంత్రం కిడ్నాప్ చేశారు. కారులో నందివెలుగు మీదుగా తక్కెళ్లపాడు పెట్రోల్ బంకు వద్దకు చేరుకోగానే ఆయన ఫోన్ పే ద్వారా కారులో ఆయిల్ పోయించుకున్నారు. బైపాస్ ఎక్కి విజయవాడ వైపు వెళుతూ మస్తాన్‌వలిపై కర్రలు, రాడ్లతో దాడి చేశారు. చెన్నై నుంచి మరో వ్యక్తి వస్తున్నాడని, అతని సమక్షంలో చంపేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో తెనాలిలోని తన ఇంటికి కౌన్సిలర్ తీసుకపచ్చారు. 24 గంటల్లో రూ.ఐదు లక్షలిస్తానంటూ తన భార్యకు మాటివ్వాలంటూ తన ఇంట్లోకి పంపించారు. ఇదే అదునుగా చేసుకున్న మస్తాన్‌వలి దొడ్డిదారిన తప్పించుకుని పట్టణంలోని జిల్లా వైద్యశాలకు చేరుకొని బంధువుల ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చాడు. మస్తాన్‌వలి పారిపోయినట్లు గుర్తించిన కౌన్సిలర్ బృందం కారులోనే పరారైంది. విషయం తెలుసుకున్న పోలీసులు బాధితుడు నుంచి వివరాలను సేకరించారు. నిందితులు ఎంతటి వారైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని త్రీటౌన్ సిఐ ఎస్.రమేష్‌బాబు తెలిపారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.

HDFC BANK
We understand your world

నమోదిత కార్యాలయం : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబాయి-400013 మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I-థింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబాయి-400042 వద్ద ఉన్న రిటైల్ పోస్ట్ పోలియో నిర్వహణగా దాని కార్యాలయం ఒకటి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయ నమూనా రం మరియు బహిరంగ నోటీసు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంకు") యొక్క దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బ్యాంకుకు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించి, రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ స్వభావంలో క్రెడిట్ సౌకర్యాలను పొందడం కోసం దీని ద్వారా తెలియజేయబడుతుంది.
అంగీకరించిన లోన్ నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతల నిరంతర డీఫాల్ట్ కారణంగా, దిగువ రుణ ఖాతాలు అపరాధ స్థితిలో ఉన్నాయని బ్యాంకు ఈ రుణగ్రహీతలకు అనేక నోటీసులు జారీ చేసింది, దిగువ పేర్కొన్న తేదీలో తుది విక్రయ నోటీసుతో సహా, బ్యాంక్ ప్లెడ్జ్‌ను చేయించిన మరియు దిగువ ఖాతాలలో మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి రుణగ్రహీతకు 7 రోజుల సమయం ఇచ్చింది. విఫలమైతే బ్యాంక్ ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండా తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి స్వేచ్ఛ ఉంటుంది. రుణగ్రహీతలు నిర్ధక్ష్యానికి గురయ్యారు మరియు సరియైన చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు, కాబట్టి రుణ ఐప్పందం ప్రకారం బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడంలో ప్లెడ్జీగా రుణగ్రహీతల నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేయడానికి **14 జనవరి, 2025న** లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించాలని/డిస్పోస్ చేయాలని నిర్ణయించింది. ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ 1872 యొక్క సెక్షన్ 176 మొత్తంలో అమ్మకం నోటీసుగా పరిగణించమని రుణగ్రహీతలు ఇక్కడ తెలియజేయడమైనది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

క్ర. సం.	లోన్ అకౌంట్ నెం.	రుణగ్రహీతల పేరు	04 ఫిబ్రవరి, 2025 నాటికి బకాయి మొత్తం	విక్రయ నోటీసు తేదీ
1	XXXX0048	రామకృష్ణ రాజు రుద్రరాజు	2,07,257.00	29-01-2025
2	XXXX4106	చుందూరి బ్రహ్మయ్య	1,10,966.61	05-02-2025

తేది : 07.02.2025 సం/-
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

ఎయిర్‌టెల్‌కు 'టారిఫ్'ల ఫలాలు

- క్యూ3 లాభాల్లో ఐదు రెట్ల వృద్ధి

న్యూఢిల్లీ : ప్రయివేటు టెల్కోలు గతేడాది జులైలో భారీగా పెంచిన టారిఫ్ ఛార్జీలు వాటి ఖజానాను కళకళలాడేలా చేస్తున్నాయి. భారతీ ఎయిర్‌టెల్ 21 శాతం వరకు పెంచిన టారిఫ్‌లతో కంపెనీ లాభాలు బహుళ రెట్లు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో సంస్థ నికర లాభాలు ఐదు రెట్లు పెరిగి రూ.16,134.6 కోట్లకు ఎగిశాయి. 2023-24 ఇదే క్యూ3లో రూ.2,876.4 కోట్ల లాభాలు నమోదు చేసింది. దేశంలోనే రెండో అతిపెద్ద ప్రయివేటు టెల్కోగా ఉన్న ఎయిర్‌టెల్ క్రితం క్యూ3లో 19 శాతం వృద్ధితో రూ.45,129.3 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.37,899 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. టారిఫ్‌ల పెంపునతో సగటు వినియోగదారుడి నుంచి రాబడి (ఎఆర్‌పియు) 17.78 శాతం వృద్ధితో రూ.245కి పెరిగింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో రూ.208 ఎఆర్‌పియు నమోదయ్యింది. గురువారం బిఎస్ఇలో భారతీ ఎయిర్‌టెల్ షేర్ 2.47 శాతం తగ్గి రూ.1,619.55 వద్ద ముగిసింది.

ఎన్ఎండిసికి రూ.1897 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ముడి ఇనుప ఖనిజ రంగంలోని ఎన్ఎండిసి 2024 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 29 శాతం వృద్ధితో రూ.1,896.66 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1,469.73 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.5,409 కోట్ల రెవెన్యూ ప్రకటించగా.. గడిచిన త్రైమాసికంలో 21 శాతం పెరుగుదలతో రూ.6,567.83 కోట్ల రెవెన్యూ సాధించింది. ముడి ఇనుప ఖనిజం అమ్మకాలు 20 శాతం పెరిగి రూ.6,434 కోట్లుగా, పెల్లెట్ విక్రయాలు రూ.169.13 కోట్లుగా నమోదయినట్లు ఆ సంస్థ తెలిపింది.

ఎస్‌బిఐ భళా..

- తగ్గిన మొండి బాకీలు
- క్యూ3 లాభాల్లో 84 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అత్యంత ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 84.32 శాతం వృద్ధితో రూ.16,891.44 కోట్ల నికర

సంపాదకీయం

ట్రంప్ అమానుషం

తిక్కోడికి పెత్తనమిస్తే ఉన్న ఇంటి మొత్తాన్ని ఊడబెరికాడట! రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహార తీరు ఆ రీతిన సాగుతోంది. ఎడతెరిపి లేని ఏకపక్ష నిర్ణయాలతో స్వదేశంలోనూ, ప్రపంచ దేశాల్లోనూ ట్రంప్ సృష్టిస్తున్న ప్రకంపనలు చివరికి ఏ దరికి చేరతాయో, ఏ దారుణాలకు దారి తీస్తాయో చూడాలి! 'అమెరికా ఫస్ట్', 'అమెరికాకు పూర్వ వైభవం' వంటి వీరావేశ ప్రసంగాలతో గెలుపొందిన ట్రంప్ ఇతర దేశాలతో పేచీలకు దిగటమే పెద్ద అభివృద్ధి మార్గంగా ఎంచుకోవటం అహంభావపూరితమే కాదు; అర్థరహితం కూడా! ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధాలకు ధంకా మోగించటం, దిగుమతి సుంకాల పెంపు పేరుతో బెదిరింపులకు దిగటం దిగుజారుడు చర్య తప్ప మరొకటి కాదు.

తగిన పత్రాలు లేని వలసదారుల గెంటివేత ద్వారా తాజాగా అమెరికా చేపట్టిన బహిష్కరణ పర్వం ఆ దేశ చరిత్రలోనే అతి పెద్దది. ఈ తంతుకు బలయ్యేవారిలో 7.25 లక్షల మంది భారతీయులు ఉండగా, ప్రస్తుతానికి 17,940 మందిని ఇండియాకు పంపటానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో 104 మందిని బేడీలు వేసి, అమెరికా సైనిక విమానం బుధవారం నాడు అమృతసర్‌లో దించిపోయింది! తమ పౌరులను సైనిక విమానంలో పంపటం భావ్యం కాదని కొలంబియా లాంటి చిన్న దేశం అభ్యంతరం చెప్పినా కానీ, మేరా భారత్ మహాన్ అని ఉపన్యాసాలు దంచే మోడీ గొంతు మాత్రం కనీసంగా కూడా పెగల్లేదు. పైగా, అక్రమ వలసలు కాబట్టి ఈ గెంటివేతను సగౌరవంగా స్వాగతిస్తున్నట్టు విదేశాంగ మంత్రి జైశంకర్ ఘనంగా ప్రకటించారు. అమెరికా అమానవీయ వైఖరికి నిరసనగా ప్రతిపక్షాలు పార్లమెంటును స్తంభింపచేయడం భారత ప్రజల మనోభావాల వ్యక్తీకరణే! అమెరికా అదనపు సుంకాల విధింపుపై చైనా దీటుగా స్పందించింది. మెక్సికో మాట్లాడింది. ఇతర దేశాలూ నోరు విప్పాయి. ట్రంప్ తన తలతిక్క నిర్ణయాలతో మన దేశ ప్రయోజనాలకు చిల్లు పెడుతున్నా సరే, చిన్నపాటి స్పందన కూడా చూపనిది మన ప్రధాని మోడీనే.

ప్రపంచంలోని అత్యధిక సంపద అతికొద్దిమంది దగ్గరకి చేరిపోయి, అత్యధికులు రోజువారీ జీవనానికే నానా తంటాలు పడుతున్న సంక్షుభిత కాలం ఇది. అత్యధిక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సంపద పున:పంపిణీ విధానాలు చేపడితేనే ఆర్థిక సంక్షోభం నుంచి విముక్తి. కానీ, కార్పొరేట్ సంపన్నులు మరింత లాభపడే అపసవ్య విధానాలతోనే పెట్టుబడిదారీ పాలక వ్యవస్థ నడుస్తోంది. ఆ ఇనుప కాళ్ల కర్కశ నడకలో నలిగిపోయే అత్యధిక ప్రజల అసంతృప్తిని, ఆవేదనని పక్కదోవ పట్టించటానికి పాలకపక్షాలు ఇతర దేశాలను, మతాలను బూచిగా చూపించే బూటకపు వైఖరిని అవలంబిస్తున్నాయి. ఇప్పుడు అమెరికా పనిగట్టుకొని చేస్తున్న ప్రయత్నం ఇదే! దీని అమల్లో విద్వేషం, విపరీత ప్రవర్తన పొటమరించిన ట్రంప్ దూకుడు మరింత ఎక్కువగా కనిపిస్తోంది. గాజాను స్వాధీనం చేసుకుంటామని, దానిని పునర్మిస్తామని ట్రంప్ చేసిన ప్రకటన అమెరికా ఆధిపత్య ధోరణికి ఆనవాలు. సాయం పేరుతో చొరబడి, సర్వ పెత్తనం చేస్తామన్న అహంకారం ఆ మాటల్లో ధ్వనించింది. దీనిపై గాజా, హమాస్ అభ్యంతరం వ్యక్తం చేయగా, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్వాగతగీతం పాడడం దురాక్రమణ బుద్ధికి నిదర్శనం. పాలస్తీనా విధ్వంసానికి కారకుడైన నెతన్యాహు ముక్కు పిండి, మూల్యాన్ని రాబట్టి గాజాను పునర్నిర్మించాలి. అలా కాక జోడు తోడేళ్లు మాదిరి కూడబలుక్కొని ట్రంప్, నెతన్యాహు ఒకరి ఉద్దేశాలకు ఒకరు వంత పాడడంలోనే వారి దుర్బుద్ధి బయటపడుతోంది. ఇలాంటి ఆధిపత్య అంగలకు కొద్ది మాత్రంగానైనా అడ్డు పడుతున్నాయనే ఐక్య రాజ్య సమితి అన్నా, ఇతర ప్రపంచ వేదికలన్నా యుద్ధోన్మాద ట్రంప్‌కి గుర్రు. బ్రిక్స్ దేశాలపైనా, ఐరోపా సమాఖ్య పైనా దిగుమతి సుంకాలు విధిస్తామన్న బెదిరింపు, కొన్ని దేశాలపై ఇప్పటికే విధించిన వైనమూ ... తన పీఠం కదిలిపోతుందన్న అమెరికా భయానికి నిదర్శనం. వాస్తవానికి ఏ దేశమైనా తనకు కావాల్సిన వస్తువులనే దిగుమతి చేసుకుంటుంది. వాటిపై విధించే సుంకాల వల్ల ధరలు పెరిగి ఆ భారం ఆ దేశ పౌరులపైనే పడుతుంది. సుంకాల పెంపు ఘట్టం తాత్కాలికంగా ఎగుమతి దేశాలకు కొంత నష్టం కలిగించినా– ఆ వాణిజ్య యుద్ధం కొనసాగింపులో అమెరికా శాశ్వత మూల్యం చెల్లించక తప్పదు! బ్రిక్స్, ఇయూ వంటి కూటములు బలపడడం ద్వారా అమెరికా దూకుడుకు, దుర్మార్గ బుద్ధికి కళ్లెం వేయటం ఇప్పటి చారిత్రిక అవసరం. ఆ కర్తవ్యంలో భారత్ తగినంత పాత్ర పోషించాలి.

మహనీయుల మాట

మేల్కోండి.
చదువుకోండి.
సమాజం కట్టుబాట్లను దాటి
స్వేచ్ఛను సాధించండి.
- సావిత్రీబాయి ఫూలే

ఇంకా ఇంకా పని చెయ్యి! జీతాలు పెంచమని అడగకు!

పెట్టుబడిదారుల అంతులేని దురాశ

సంజయ్ రాయ్

ఉత్పత్తి సాధనాల నుండి కార్మికులు పరాయీకరించబడుతున్నారు. కష్టం అంతా వాళ్లే చెయ్యాలి. కానీ ఫలితం మాత్రం వాళ్లకి దక్కదు. అయినాగానీ పెట్టుబడిదారులు మరిన్ని లాభాలు ఆర్జించడానికి కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకుని మరీ మరింత కష్టం చెయ్యాలని కోరుకుంటున్నారు. నిజంగానే ఎక్కువ శ్రమించాల్సిన అవసరం, పని ఉంటే మన దేశంలో నిరుద్యోగులకు కొదవా? వాళ్లలో కొంతమందికైనా ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించవచ్చుగా. కానీ యజమానులు, పెట్టుబడిదారులు ఆ పని మాత్రం చెయ్యరు.

ఉద్యోగులు, కార్మికులు వారానికి 70 గంటలు పని చెయ్యాలని గత ఏడాది ఇన్ఫోసిస్ అధిపతి నారాయణ మూర్తి ఒక ప్రతిపాదన చేశారు. తాడిని తన్నే వాడుంటే వాడి తలను తన్నేవాడుంటాడు అంటారు కదా. అలానే ఇప్పుడు ఉద్యోగులు, కార్మికులు వారానికి 90 గంటలు పని చెయ్యాలని ఎల్ అండ్ టి కంపెనీ చైర్మన్ పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధి సాధించి ప్రపంచంలోనే మన దేశం అగ్రగామిగా నిలవాలంటే ఆదివారాలు కూడా పనిచెయ్యాలని మరీ సెలవిచ్చారు. ప్రపంచంలోనే ఆర్థిక అసమానతలు అతి తీవ్రంగా ఉన్న దేశాల సరసన మనమూ ఉన్నాం. అయినా పెట్టుబడిదారులు మాత్రం కార్మికులు, ఉద్యోగులు ఎక్కువెక్కువ గంటలు పని చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారే తప్ప జీతాల పెంపుదల గురించి మాత్రం మౌనం వహిస్తున్నారు. అదనపు విలువలో కార్మికుల వాటా గత మూడు దశాబ్దాలుగా వేగంగా పడిపోతూ వస్తున్నది. కార్మికుల నిజ వేతనాలు స్తంభించిపోయాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో సరిచూస్తే కొన్ని సందర్భాలలో ఈ నిజ వేతనాలు తగ్గు ముఖం పట్టాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2022-23 సంవత్సరంలో ఈ తరుగుదల పెరిగింది. ఇదే కాలంలో పెట్టుబడిదారులు ఆర్జించిన లాభాలు స్థూల జాతీయోత్పత్తితో పోలిస్తే ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. శత కోటీశ్వరుల సంఖ్య పెరిగింది. వీరి జీవనశైలి అగ్రగామి ధనిక దేశాల శత కోటీశ్వరుల జీవనశైలి స్థాయికి చేరుకున్నది. అంటే పెట్టుబడిదారులు ఈ స్థాయిలో సంపద పోగేసుకోవడానికి ప్రజలు, ముఖ్యంగా కార్మికులు, కష్టజీవులు త్యాగాలు చేసి పేదరికంలోకి దిగజారిపోవాలన్నమాట.

ఏ సమాజంలో అయినా అదనపు విలువ సృష్టించేది శ్రామికులే. కానీ ఉత్పత్తి క్రమంలో కార్మికులు పడే కష్టంలో వెయ్యవ వంతు శ్రమ కూడా చెయ్యని వాళ్లు ఈ అదనపు విలువలో సింహ భాగాన్ని మింగేస్తున్నారు. ఈ అవకాశాన్ని దక్కించుకోవడానికి వాళ్లకి ఏవో అపారమైన తెలివితేటలు ఉన్నాయనుకోవడానికి లేదు. పోనీ ఏమన్నా 'రిస్క్' తీసుకుంటున్నారా అనుకోవడానికి... అలాంటి రిస్క్ పర్యవసానాలను సామాజికం చేసే ఆర్థిక వ్యవస్థ ఉండనే ఉన్నది. మరయితే వాళ్లకి ఆ శక్తి ఎక్కడ నుండి వచ్చింది అంటే ఉత్పత్తి సాధనాల మీద వాళ్లకి ఉన్న హక్కుతోనే ఇది సాధ్యపడుతున్నది.

ఉత్పత్తి సాధనాల నుండి కార్మికులు పరాయీకరించబడుతున్నారు. కష్టం అంతా వాళ్లే చెయ్యాలి. కానీ ఫలితం మాత్రం వాళ్లకి దక్కదు. అయినాగానీ పెట్టుబడిదారులు మరిన్ని లాభాలు ఆర్జించడానికి కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకుని మరీ మరింత కష్టం చెయ్యాలని కోరుకుంటున్నారు. నిజంగానే ఎక్కువ శ్రమించాల్సిన అవసరం, పని ఉంటే మన దేశంలో నిరుద్యోగులకు కొదవా? వాళ్లలో కొంతమందికైనా ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించవచ్చుగా. కానీ యజమానులు, పెట్టుబడిదారులు ఆ పని మాత్రం చెయ్యరు. ఎక్కువమందిని పనిలో పెట్టుకుంటే జీతాల వ్యయం పెరిగి వాళ్ల లాభాలు తగ్గుతాయి. పైపెచ్చు కార్మికుల సంఖ్య పెరిగిన కొద్దీ వాళ్ల సంఘటితపడి యూనియన్‌లు పెట్టుకుని తమ బేరసారాల శక్తిని పెంచుకునే ప్రమాదం ఉంటుంది. అందుకే వాళ్లు ఉన్న ఉద్యోగులు, కార్మికుల నుండే మరింతగా శ్రమ పిండుకోవాలని చూస్తారు. దాని కోసం పని గంటలు ఎక్కువ చెయ్యాలని చూస్తారు తప్ప దేశాభివృద్ధి, ఆర్థిక ప్రగతి, ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టడం వంటి మాటలు అన్నీ మెరమెచ్చుల కోసమే. నిజంగానే వాళ్లు మన దేశం ప్రగతి సాధించాలని కోరుకునే వాళ్ళయితే మరింత మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించి తమ నిజాయితీ నిరూపించుకోవాలి.

కార్మికులపై అధిక పని గంటల భారం

కార్పొరేట్ అధినేతలు కాస్త కళ్ళు తెరచి వాస్తవాలు ఏమిటో గ్రహించాలి. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.యల్.ఓ) వెలువరించిన 2024 గణాంక నివేదికలను బట్టి చూస్తే మన దేశంలో కార్మికులు వారానికి సగటున 46.74 గంటలు పని చేస్తూ మొత్తం 170 దేశాలలో అత్యధిక గంటలు శ్రమ చేసే కార్మికులుగా 17వ స్థానంలో ఉన్నారు. మన తర్వాత స్థానంలో ఉన్న దేశాలు బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు. అత్యధిక పని గంటలు ఉన్నది భూటాన్ దేశంలో (వారానికి 54.44 గంటలు). ఆ తర్వాతి స్థానంలో ఉన్నది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (వారానికి 50.93 గంటలు). చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, మలేషియా, వియత్నాం, శ్రీలంక, క్యూబా, థాయ్‌లాండ్, కొరియా వంటి అభివృద్ధి చెంతున్న దేశాలలో కార్మికులు భారతీయ కార్మికుల కన్నా తక్కువ గంటలు పనిచేస్తూ ఉన్నారు. అదే కెనడాలలో 32.24 గంటలు, నెదర్లాండ్స్‌లో 31.55 గంటలు, జర్మనీలో 34.24 గంటలు, బ్రిటన్‌లో 35.85 గంటలు ఫ్రాన్స్‌లో 35.9 గంటలు, అమెరికాలో 37.96 గంటలు పని చేస్తున్నారు. వారానికి 49 గంటలు అంతకు మించి పని చేస్తున్న కార్మికుల శాతం మొత్తం కార్మిక వర్గ సంఖ్య తేల్చి చూస్తే అత్యధికంగా ఉన్న మొత్తం 170 దేశాలలో మన దేశం రెండవ స్థానంలో ఉన్నది. 49 గంటలు అంతకు మించి పని చేస్తున్న కార్మికుల శాతం భూటాన్‌లో 61.3 శాతంగా ఉంది. రెండవ స్థానంలో ఉన్న మన దేశంలో ఇది 51.4 శాతంగా ఉన్నది. కాబట్టి ప్రపంచంలోనే 49 గంటలకు మించి శ్రమ చేసే కార్మికులు అత్యధికంగా మన దేశంలో ఉన్నందుకు...అదుపు లేకుండా వారి శ్రమను ఈ రకంగా దోచుకునేందుకు అవకాశం దక్కినందుకు కార్పొరేట్ యజమానులు, పెట్టుబడిదారులు పండుగ చేస్కోవాలి.

ఎక్కువమందిని పనిలో పెట్టుకుంటే జీతాల వ్యయం పెరిగి వాళ్ల లాభాలు తగ్గుతాయి. పైపెచ్చు కార్మికుల సంఖ్య పెరిగిన కొద్దీ వాళ్లు సంఘటితపడి యూనియన్‌లు పెట్టుకుని తమ బేరసారాల శక్తిని పెంచుకునే ప్రమాదం ఉంటుంది. అందుకే వాళ్లు ఉన్న ఉద్యోగులు, కార్మికుల నుండే మరింతగా శ్రమ పిండుకోవాలని చూస్తారు. దాని కోసం పని గంటలు ఎక్కువ చెయ్యాలని చూస్తారు తప్ప దేశాభివృద్ధి, ఆర్థిక ప్రగతి, ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టడం వంటి మాటలు అన్నీ మెరమెచ్చుల కోసమే. నిజంగానే వాళ్లు మన దేశం ప్రగతి సాధించాలని కోరుకునే వాళ్ళయితే మరింత మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించి తమ నిజాయితీ నిరూపించుకోవాలి.

కార్మికులు, ఉద్యోగులతో ఎక్కువ పని చేయించుకుని తక్కువ వేతనాలు ఇవ్వడంలో భారతీయ పెట్టుబడిదారులు అంతర్జాతీయంగా పోటీ ఇచ్చే స్థాయిలో ఉన్నారు. ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకోవడానికి అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి బదులు కార్మికుల మీద చేసే వ్యయాన్ని తెగ్గోసే దగ్గరి మార్గాన్ని ఎంచుకున్నారు. పెట్టుబడిదారీ విధానం తొలి దశలో పెట్టుబడిదారీ వర్గం ఎంచుకున్న మార్గం ఇది. అదనపు విలువ పోగేసుకోవడానికి కార్మికులతో ఎక్కువ గంటలు పని చేయించుకునేవారు. ఈ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పంతొమ్మిదవ శతాబ్దం అంతా యూరప్, అమెరికా దేశాల్లో కార్మికవర్గం సమరశీల ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా రోజుకి 8 గంటల పని దినం అమలులోకి వచ్చింది. దీనితో పెట్టుబడిదారులు నికర అదనపు విలువకు బదులు సాపేక్ష అదనపు విలువ గడించడం మీద దృష్టి పెట్టారు. అంటే కార్మికుల జీతభత్యాలు పెంచకుండా వారి ఉత్పాదక శక్తిని పెంచే మార్గాన్ని ఎంచుకున్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కార్మికుల ఉత్పాదకత రెట్టింపు అయ్యేలా చూశారు. జీతాలు, పని గంటలు పెంచకుండా కార్మికుల నుండి అదనపు ఉత్పత్తిని దోచుకోవడం మొదలు పెట్టారు.

సాంకేతిక పరిజ్ఞానం-అదనపు పని గంటలు

అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మికులతో ఎక్కువ గంటలు పని చేయించే పరిస్థితి లేకపోవడంతో పెట్టుబడిదారీ వర్గం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆశ్రయించింది. భారత్ సహా వర్ధమాన దేశాలన్నింటా కార్మిక హక్కులను పరిరక్షించేందుకు ఉద్దేశించిన సంస్థాగత రక్షణలు బలహీనంగా ఉండడం, అవి కూడా మెజారిటీ కార్మిక వర్గానికి వర్తించే పరిస్థితి లేకపోవడంతో ఉమ్మడి బేరసారాల శక్తి బలహీనంగా ఉండడం మూలంగా కార్మిక వర్గానికి తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ గంటలు పని చేయించుకునే వెసులుబాటు పెట్టుబడిదారులకు దక్కింది. ఈ కారణంతోనే భారత పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గం వారానికి 70 గంటలు, 90 గంటలు పని చెయ్యాలని పిలుపునిస్తూ దానికి దేశ ప్రయోజనాలు అన్న పైపై మెరుగులు అద్దుతూ ఉన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉత్పాదకత పెంచుకునే మార్గానికి అయ్యే వ్యయం కన్నా ఈ రకంగా కార్మికులకు తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ గంటలు పని చేయించుకోవడం లాభసాటి వ్యవహారం. వర్ధమాన దేశాల్లో ఉత్పత్తి క్రమంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తక్కువగా ఉండడానికి ఇదే మూల కారణం. మిగిలిన వర్ధమాన దేశాలతో పోలిస్తే భారతీయ పెట్టుబడిదారులు శాస్త్ర పరిశోధన, అభివృద్ధి రంగాల మీద పెట్టే ఖర్చు చాలా తక్కువ. గత ఒకటిన్నర దశాబ్ద కాలంలో కార్పొరేట్ రంగం పెట్టిన ఉత్పాదక పెట్టుబడులు తగ్గు ముఖం పట్టాయి.

అభిప్రాయం

జీవో 117తో కష్టాలు...

గత ప్రభుత్వం జీవో 117 ద్వారా ఐదు ప్రధాన సమస్యలు సృష్టించింది. ప్రాథమిక పాఠశాలలను నిలువునా రెండు ముక్కలు చేసి 3, 4, 5 తరగతుల బాలబాలికలను ఉన్నత పాఠశాలలకు పంపింది. అత్యధిక సందర్భాల్లో ఉన్నత పాఠశాలలకు వెళ్ళిన విద్యార్థులు నిర్లక్ష్యానికి గురికాగా, 1, 2 రెండు తరగతులతో మిగిలిపోయిన ఫౌండేషన్ పాఠశాలలతో కలిపి సుమారు 15 వేల ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా దిగజారి పోయాయి. 1 నుంచి 8 వరకు ఉండే అత్యధిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య ఎనిమిది నుంచి నాలుగు లేదా ఐదుకు తగ్గించారు. ఆ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అత్యధిక ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడు, పి.ఇ.టి పోస్టులు రద్దు చేశారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత విభాగాల్లో తరగతి గదిలో విద్యార్థుల గరిష్ఠ సంఖ్య వరుసగా 30, 35, 40/50 నుంచి వరుసగా 40, 52, 60గా మార్చారు. వారానికి ఉపాధ్యాయులు గరిష్ఠంగా బోధించాల్సిన పీరియడ్స్ 32 నుంచి 42కు పెంచారు. దీంతో విజయవంతంగా నడుస్తున్న ఎక్కువ నమోదుగల పాఠశాలలు అవసరమైన ఉపాధ్యాయ పోస్టులు కోల్పోయి నష్టపోయాయి. ప్రభుత్వ పాఠశాలల్లో సమాంతరంగా నడుస్తున్న మాతృభాషా మాధ్యమ విభాగాలు రద్దు చేశారు. జీవో 117ను రద్దు చేయమని అన్ని ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు కూడా డిమాండ్ చేశాయి. కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు.

విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి విషయంలో 'కేంద్ర విద్యా హక్కు చట్టం' తగిన స్థాయిలో లేదు. ఆపైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు 'విద్యా హక్కు చట్టానికి మినహాయింపుగా' ఇచ్చిన ఒక తీర్పును ఉపయోగించుకుని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థి నమోదు 20 వరకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడ్ని ఇస్తూ వచ్చారు. ఇప్పుడూ అందులో మార్పు లేదు. ఇక, నమోదు 21-40 స్లాబ్‌లో విద్యా హక్కు చట్టం ప్రకారం ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయిస్తున్నారు. ఇటీవల విడుదలైన మెమో ప్రకారం నమోదు 21-30 ఉన్న ఫౌండేషన్ పాఠశాలలకు (ఎల్.కె.జి, యు.కె.జి ఇంకా 1వ తరగతి, 2వ తరగతి) ఒక ఉపాధ్యాయుడినే కేటాయించడం ఒక కొత్త కత్తిరింపు. ఆదర్శ పాఠశాలల స్థాపన పేరున ఈ కత్తిరింపులు జరుగుతున్నాయి. నమోదు 41-60 ఉన్న ప్రాథమిక పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా పరిగణిస్తూ ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున మాత్రమే ఇవ్వబోతున్నట్లు ఇటీవలి మెమోను బట్టి తెలుస్తుంది. ఈ స్లాబ్‌లో మూడవ ఉపాధ్యాయుడ్ని ఎందుకివ్వకూడదు? ఈ స్లాబ్‌లో కనీసం ప్రతి పంచాయితీకి ఒక పాఠశాల ఉంటుంది. మూడవ పోస్టును కేటాయించి వాటిని బలపరచవచ్చు. ఇంకా బాలబాలికల నమోదు 40, 60, 90 దాటిన ప్రాథమిక పాఠశాల అన్నింటికీ విద్యా హక్కు చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక పోస్టును అదనంగా ఇస్తే ప్రాథమిక స్థాయిలో సార్వత్రికంగా విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. అత్యధిక పాఠశాలలు ఆదర్శ పాఠశాల వైపు అడుగులు వేయగలుగుతాయి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నమోదు కూడా పెరుగుతుంది.

- డా. ఎం. సురేష్ బాబు,
సెల్: 9989988912

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

కేంద్ర బడ్జెట్‌తో గిరిజనులకు ఒరిగేదేమిటి?

జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయింపులు 8.6 శాతం అంటే రూ. 5,88,993 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం ఈ ఏడాది రూ.1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేశారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు ఈ ఏడాది కేవలం రూ.14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు, బడా కాంట్రాక్టర్లు, ధనవంతులకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేశారు.

కిల్లో సురేంద్ర

బడ్జెట్‌కి ముందు వెలువరించే ఆర్థిక సర్వే ప్రకారంగా వివిధ తరగతులకు లబ్ధి జరిగేలా బడ్జెట్ రూపొందించవలసిన అవసరం ఉంది. ఆదివాసీ విద్య, వైద్యం విషయమై నిర్లక్ష్యం జరిగిందని ఆర్థిక సర్వే తెలిపింది. దీనికి అనుగుణంగా కాకుండా వివిధ వర్గాలకు అన్యాయం చేసేలా ముఖ్యంగా ఆదివాసులపై మరింత దోపిడీ పెంచేవిధంగా, ఆదివాసీ ప్రాంత వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గిరిజనుల అభివృద్ధికి నిధులు కోత పెట్టారు.

రూ.50,65,345 కోట్ల బడ్జెట్‌లో జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజనులకు ఏమాత్రం కేటాయింపులు జరిగాయో చూద్దాం. దేశ గిరిజన జనాభా సుమారు 8.8 కోట్లు. జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయింపులు 8.6 శాతం అంటే రూ. 5,88,993 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం ఈ ఏడాది రూ.1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేశారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు ఈ ఏడాది కేవలం రూ.14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు, బడా కాంట్రాక్టర్లు, ధనవంతులకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేశారు.

ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గతేడాది రూ.440 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.313 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గతేడాది రూ.2432 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏ మాత్రం సరిపోదు.

రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్‌గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గం. దీనికి గతేడాది రూ. 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా తెలంగాణ, ఆంధ్రలో గిరిజన యూనివర్సిటీలు మంజూరు చేసి పదేళ్ల దాటినా అతీగతీ లేదు. ఈ బడ్జెట్‌లో ఆంధ్ర, తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా గిరిజనులను కేంద్రం మోసం చేసింది. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్‌ప్లాన్‌ను సైతం రద్దు చేసింది.

ఆదివాసీలకు ఉపాధి వంటి రంగాల్లో కీలకమైన స్కిల్ డెవలప్‌మెంట్‌కు నిధులను అధికంగా కేటాయించకపోవడం బాధాకరం. ఆదివాసీ నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు పొందేలా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. చేసిన కొద్దిపాటి కేటాయింపు సైతం డేటా సెంటర్లకు లాభాలు కల్గించేలా ఉంది. ఈ రంగానికి బడ్జెట్‌లో రూ.317 కోట్ల నిధులు కేటాయించారు. గత ఏడాది రూ.470 కోట్లు కేటాయించారు. అంటే పోయిన సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌లో కోత విధించారన్నమాట.

గిరిజనుల్లో పారిశ్రామిక వ్యాపార అవకాశాలు పొందే విధంగా కేటాయింపులు లేవు. గతేడాది చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు చూసినప్పుడు గతేడాది రూ.10,881 కోట్లు ఈ ఏడాది రూ.2116 కోట్లు నిధులు మాత్రమే కేటాయించారు. ఆ నిధుల కేటాయింపు కూడా కార్పొరేట్ సంస్థల ఖాతాలో స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో పోతుంది.

గిరిజన శాఖల నిధులను ప్రభుత్వం దారి మళ్లిస్తున్నది. ఉదాహరణకు గత ఏడాది రూ.16,300 కోట్లు నిధులను హైవే రోడ్లకు కేటాయించారు. ఇదిలా వుండగా ఆదివాసుల గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులు లేని కారణంగా రోజూ డోలీ మోతలే కనిపిస్తాయి. పైగా కేటాయించిన నిధులను కూడా ఖర్చు చెయ్యడం లేదు.

బడ్జెట్ కేటాయింపులలో ఆదివాసీలకు ఉపాధి భరోసా ఇవ్వలేదు. బడ్జెట్ కేటాయింపులో కేవలం రూ.2 వేల కోట్ల నిధులు చూపించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో నియామకాలు లేవు. బ్యాక్‌లాగ్ పోస్టుల ఊసే లేదు. వలసల నివారణకు చర్యలు లేవు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలపై ఎటువంటి నిధులూ కేటాయించలేదు. 2021-22 కేంద్ర బడ్జెట్‌లో రూ.155 కోట్ల నిధులు కేటాయించిన తర్వాత ఇప్పటి వరకూ రూపాయి కేటాయించలేదు.

గత ఏడాది ఆర్టికల్ 275(1) ప్రకారం రూ.1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపులు లేవు. ఈ నిధులు ఎక్కువగా ఆదివాసీ ప్రాంతంలో సంక్షేమం కోసం ఖర్చు చేస్తుంది. ఐటిడిఎలో ఈ నిధులతోనే గతంలో సంక్షేమ పథకాలకు కొంత సహాయం అందేది. ఇప్పుడు నిధులు లేక ఐటిడిఎలు ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యాయి.

ప్రధాన మంత్రి జన్మభూమి యోజన (పి.ఎమ్ జన్మన్) లక్ష్యం ప్రాథమిక సదుపాయాల కల్పన, ఆరోగ్యం, విద్య, ఆవాసాల నిర్మాణం, పోషకాహారం అందించడం. దేశంలో 75 రకాల ఆదిమజాతి పివిటిజి వెనుకబడిన ఆదివాసీ గిరిజన తెగల వారు జీవిస్తున్నారు. బడ్జె

ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం కాదు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): విభజిత ఆంధ్రప్రదేశ్‌కి విభజన చట్టంలో పేర్కొన్నట్లు రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు, నిధుల మంజూరు చేయాల్సి ఉన్నా అధికారం కోసం రాజకీయ పార్టీలు రాష్ట్రాభివృద్ధిని విస్మరించి కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మల్లా మారిపోతున్నాయని, ఆంధ్రప్రదేశ్‌కు నయవంచన చేస్తున్నారని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తలసాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జెడి లక్ష్మీనారాయణ అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో వారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రచారంలో ఉన్నట్లు 14వ ఆర్థిక సంఘం ఎక్కడ ప్రత్యేక హోదా ఇవ్వకూడదని చెప్పలేదని, అది కేంద్ర ప్రభుత్వ పరిధిలో అంశమని, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ఏపీకి ఇవ్వవచ్చున్నారు. నార్త్ ఈస్టర్న్ రాష్ట్రాలకు ఇప్పటికీ ప్రత్యేక హోదా కొనసాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వమే పూర్తి చేయాల్సి ఉన్నా, బడ్జెట్లో ఇరిగేషన్ కాంపోనెంట్ వరకు మాత్రమే భరిస్తామని, మిగిలిన నిర్మాణ పనుల ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని చెప్పడం దారుణం అన్నారు. పోలవరం నిర్మాణానికి నిర్దేశించిన ఎత్తు 45.72గా ఉండగా 41.15గా నిర్ణయించడం, పోలవరం డ్యాం నిర్మాణం వల్ల నిర్దేశిత ప్రయోజనాలు ఏవి జరగలేదన్నారు. అనుకున్న లక్ష్యాల మేరకు నిధుల కేటాయింపులు జరగకపోయినా, పోలవరం డ్యామ్ ఎత్తును కుదించి నిర్మాణం చేస్తే ప్రపంచంలోనే డిజియస్ట్ స్టోరేజ్ డ్యామ్‌గా మిగిలిపోతుందన్నారు. రెండు రోజులకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రి ఏపీకి నిధులు కేటాయిస్తు న్నామని చెప్పారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి రాయితీలు వస్తే ఒకటిన్నర కోట్ల మంది యువకులు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే అవకాశం ఉందని, అసంబద్ధపు ప్రకటనలతో యువత మోసం పోకూడదని, ఈ అంశాలపై తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంపీలు పార్లమెంటులో చట్ట సవరణలకు పట్టుబట్టాలని, విభజిత తెలుగు రాష్ట్రాలలో కృష్ణాజలాల పంపకంపై నిర్ణయం తీసుకునే అధికారమున్న కేంద్ర ప్రభుత్వం అటుగా ఆలోచించకపోగా తెలుగు రాష్ట్రాలవారే సామరస్య పరిష్కారం చేసుకోవాలని సూచించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఇకనైనా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చి భవిష్యత్ తరాల అభివృద్ధికి బాటలు వేయాల్సిన ఆపశ్యకత పాలకులపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, విశ్వనాథ్ పాల్గొన్నారు.

సమగ్ర చర్యలతోనే
పండ్లతోటల రైతులకు లబ్ధి

- పంటల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి
- డ్రిప్, స్ప్రింక్లర్లు 90 శాతం సబ్సిడీతో పదెకరాల వరకు ఇవ్వాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమగ్ర చర్యలు చేపట్టి ప్రభుత్వం విరివిగా రైతులకు ప్రోత్సాహాలు అందిస్తేనే పండ్ల తోటల రైతులకు లబ్ధి చేకూరుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ అన్నారు.. గురువారం స్థానిక గణేనాయక్ భవన్‌లో జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్పతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అనంతపురంలో ఈ నెల 5న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉద్యానవన సమ్మేళనం ఈ ప్రాంత ఉద్యానవన ఉత్పత్తుల గురించి ప్రచారానికి తోడ్పడాన్ని సిపిఎం స్వాగతిస్తోందన్నారు. అయితే పండ్ల తోటల రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకూ కంపెనీల ఒప్పందాలే పరిష్కారమన్నట్లు భావించడం సరికాదన్నారు. కంపెనీలతో ఒప్పందాలు ఉద్యానవన రైతులను అదుకోలేవని, ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియాగా అనంతను తీర్చి దిద్దాలంటే పండ్ల తోటల రైతులను ఆదుకోవడానికి సమగ్ర చర్యలు చేపట్టడమే మార్గం అన్నారు. జిల్లాలో 15 సంవత్సరాల్లో వచ్చిన వరుస కరువులతో మెట్ట వ్యవసాయం తీవ్ర సంక్షోభానికి గురైందన్నారు. ఈ పరిస్థితుల్లో సాగునీటి వనరుల అభివృద్ధిలో తక్షణ ప్రత్యామ్నాయంగా మైక్రో ఇరిగేషన్ విధానం అమల్లోకి వచ్చిందన్నారు. ప్రభుత్వాలు సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, రాయితీలు ఇవ్వడం, ఉచిత కరెంట్, ఉపాధి హామీ చట్టం ద్వారా డ్రైలాండ్ హర్టికల్చర్ అభివృద్ధి చేయడంతో ఉద్యాన పంటల సాగు పెరిగిందన్నారు. వందకు పైగా కంపెనీలు వస్తాయని ఆశిస్తే కేవలం ఏడు కంపెనీలు మాత్రమే ఒప్పందాలు చేసుకున్నాయన్నారు. ఈ కార్యక్రమం ప్రచారానికి ఉపయోగపడిందే తప్ప రైతుల సమస్యలకు పరిష్కారం చూపలేదన్నారు. ఉద్యానపంటల రైతులను అదుకోవడానికి అమల్లోకి తెచ్చిన డ్రిప్, స్ప్రింక్లర్ల సబ్సిడీ నాలుగు సంవత్సరాలుగా నిలిచిపోయిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దీనిని పూర్తి స్థాయిలో అమల్లోకి తెచ్చి 90 శాతం సబ్సిడీతో 10 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలను రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి డ్రిప్‌పై జిఎస్‌టి రద్దు చేయించాలన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు, తుంగభద్ర కాలువ ఆధునీకరణ పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇవన్నీ అమలు చేస్తే జిల్లాలో పండ్ల తోటల రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఆ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దిష్టిబొమ్మల్లా టెక్స్‌టైల్ పార్కులు!

- ఒక జిల్లా... ఒక ఉత్పత్తి కింద ప్రోత్సాహకం కరువు
- విజన్ 2047లోనైనా దృష్టి సారించేరా.?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాలో టెక్స్‌టైల్ పరిశ్రమలు వేలాది మందికి ఉపాధిని చూపుతున్నాయి. ఈ రంగం ప్రధానంగా పామిడి, రాయదుర్గంలో విస్తరించి ఉంది. రాయదుర్గంలో జీన్స్ వస్త్ర పరిశ్రమ వ్యాప్తి చెంది ఉండగా, పామిడిలో నైట్ వేర్స్ వస్త్ర వ్యాపారం విస్తరించి ఉంది. ఈ రంగంపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయి.

ప్రభుత్వాలు ఈ రంగాన్ని ప్రోత్సహిస్తామని ప్రకటనలు చేస్తున్నాయి. అయితే ఆశించినంతగా ప్రోత్సహకం లభించడంలేదు.

కనీసం వీటి కోసం ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కులు కూడా అభివృద్ధికి నోచుకునే పరిస్థితుల్లేవు. ఈ రెండు చోట్ల కూడా వస్త్ర వ్యాపారం మందగమనంలో సాగుతోంది. రాయదుర్గంలో జీన్స్ వస్త్ర వ్యాపారం పెద్దవత్తున ఉంది. సుమారు 600 యూనిట్ల వరకు ఉన్నాయి. ఈ రంగంపై ఆధారపడి ఇక్కడ 50 వేల మంది వరకు ఉపాధి పొందుతున్నారు. కోవిడ్ నుంచి ఈ రంగం కోలుకోలేని పరిస్థితుల్లో ఉంది. సుమారు చిన్న, చితక యూనిట్లు 300 వరకు మూతపడ్డాయి.

74 ఉడేగోళం వద్ద 50కిపైగా యూనిట్లు ఏర్పాటు చేసుకునే అవకాశమున్నా ప్రస్తుతం రెండు మాత్రమే నడుస్తున్నాయి. అవి కూడా మందగమనంలోనే సాగుతున్నాయి. వీటికి ప్రోత్సహకం అందివ్వాల్సి ఉంది.

ప్రభుత్వాలు అటువైపు దృష్టి సారించడం లేదన్న విమర్శలున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈ పరిశ్రమకు అవసరమైన చేయూతను అందివ్వాలని అక్కడి వ్యాపారులు కోరుతున్నారు.

రెండు దశాబ్దాలైనా పూర్తవని టెక్స్‌టైల్ పార్కు

జిల్లాలో రాయదుర్గం తరువాత పామిడి ప్రసిద్ధి. నైట్‌వేర్ దుస్తుల్లో దీన్ని రెండవ ముంబయిగా పిలుస్తారు. సుమారు పది వేల కుటుంబాల వరకు ఈ రంగంపై ఆధారపడి ఉన్నాయి. దీనికి ప్రోత్సాహకం అందిస్తామన్న పేరుతో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు 2004లో శంకుస్థాపన చేశారు. ఇప్పటికి సరిగ్గా రెండు దశాబ్దలు పూర్తయినా నిర్మాణం పూర్తవలేదు. రూ.1.76 కోట్లు ఖర్చు వృథాగానే ఉండిపోయింది.

పనామా కాలువలో ప్రయాణం ఉచితం

- ట్రంప్ సర్కార్ బరి తెగింపు ప్రకటన
- అలాంటిదేమీ లేదన్న పనామా అథారిటీ
- నేడు మరో విడత చర్చలు

వాషింగ్టన్ : అధ్యక్షుడు ట్రంప్ తీసుకువచ్చిన ఒత్తిడి నేపథ్యంలో పనామా కాలువ గుండా అమెరికా నౌకలు ఇక చార్జీలు లేకుండా ప్రయాణించవచ్చని ప్రభుత్వం బుధవారం తెలిపింది. ఇకపై ఎలాంటి ఛార్జీలు లేకుండా అమెరికా ఓడలు కాలవ గుండా ప్రయాణించవచ్చని, తద్వారా ఏడాదిలో లక్షలాది డాలర్లు ఆదా చేయవచ్చని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఆదివారం తాను జరిపిన చర్చల సందర్భంగా పనామా రాయితీలు ఇవ్వడానికి అంగీకరించిందని విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెప్పారు. అయితే ఈ ప్రకటనను పనామా కాలవ అధికార యంత్రాంగం తిరస్కరించింది. ఎలాంటి ఒప్పందం కుదరలేదని స్పష్టం చేసింది. అట్లాంటిక్, పసిఫిక్ మహా సముద్రాలను కలిపే ఈ కీలమైన కాలువను నిర్వహించే పనామా కెనాల్ అథారిటీ ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. కాలువ గుండా వెళ్ళే ఓడలకు టోల్స్, ఇతర ఫీజులు వసూలు చేసే అధికారం ఈ యంత్రాంగానికి వుంది. ట్రంప్ సర్కార్‌కు ఫీజుల విషయంలో తామెలాంటి సద్దుబాట్లు చేయలేదని స్పష్టం చేసింది. అమెరికా అధికారులతో చర్చలు జరపడానికి సిద్ధంగా వున్నామని తెలిపింది. కీలకమైన ఈ జల మార్గాన్ని పరిరక్షించే స్థానంలో వున్న అమెరికా నుండి ఇలా ఫీజులు వసూలు చేయడం సరైన చర్య కాదని పనామా అథారిటీకి స్పష్టం చేసినట్లు రూబియో తెలిపారు. శుక్రవారం కాలవపై కొత్తగా చర్చలు జరపడానికి ఇరు పక్షాలు సిద్ధంగా వున్నాయి. గత నవంబరులో అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుండి బల ప్రయోగంతోనైనా కాలువను స్వాధీనం చేసుకునే అవకాశం వుందని ట్రంప్ చెబుతూ వస్తున్నారు. ఈ కాలువ గుండా 40శాతం అమెరికన్ కంటెయినర్లు ప్రయాణిస్తాయి.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

ఏలూరు స్పోర్ట్స్ : ముఠాలో ఒక నేరస్తుడు నేరాలకు పథకం వేస్తాడు. ఇంకొకడు జనాల్లో కలిసి తిరుగుతూ ఉంటాడు. ఏదో ఒక పని చేస్తున్నామని స్థానికంగా ఉన్న ప్రజల్ని, వ్యాపారస్తుల్ని నమ్మిస్తాడు. ఆపై తన కర్కోటక ముఠాకు వివరాలు ఇస్తాడు. చివరికి వారు వచ్చి పక్కా పథకం ప్రకారం వారి లక్ష్యాన్ని కొల్లగొడతారు. ఇది గత కొంతకాలంగా ఈ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ముఠా కొనసాగించే నేరాల తీరు. ఎట్టకేలకు ఒకటో పట్టణ పోలీసులు ఈ కరుడుగట్టిన నేరస్థులకు చెక్ చెప్పి వారిని కటకటాల పాలు చేశారు. వారి వద్ద నుంచి భారీగా బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 11వ తేదీ అర్ధరాత్రి నుంచి 12వ తేదీ తెల్లవారుజాము మధ్యలో ఏలూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ బంగారు దుకాణంలో చోరీ జరిగింది. దీనిపై లోకేశ్వరి జ్యువెలర్స్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి నేరస్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్న సమయంలో గురువారం ఉదయం వారు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో చింతలపూడి రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకున్న అనంతరం ఏలూరు ఒకటో పట్టణ పోలీసులకు విస్తు పోయే నిజాలు తెలిశాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన నలుగురు ముఠా సభ్యులు ఈ ముఠాలో ఉన్నట్లు గుర్తించారు. వారిలో ముగ్గురు దొంగతనాలకు పాల్పడుతుంటే ఒకడు మాత్రం వీరి దొంగతనాలకు పథక రచన, వ్యూహరచన చేస్తూ ఉంటాడు. వీరిలో ఉత్తరపదేశ్ రాష్ట్రం బీదౌలి గ్రామానికి చెందిన కుల్దీప్ శర్మ, రెండోవాడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా జిల్లాకు చెందిన మనోజ్ కుమార్ కాగా మూడోవాడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా జిల్లాకు చెందిన మహేందర్ సింగ్‌గా గుర్తించారు. అయితే ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా జిల్లాకు చెందిన రాజేష్ కుసువాహ అలియాస్ టీటు గత కొన్ని సంవత్సరాల క్రితం ఏలూరు నగరంలో బంగారు పని నిమిత్తం వచ్చి అప్పటి నుంచి ఇక్కడే ఉంటున్నాడు. స్థానికంగా ఉన్న తాపీ మేస్త్రికాలనీలో మకాం పెట్టాడు. ఈ రాజేష్ ఏలూరు నగరంలో బంగారు ఆభరణాల పనులు చేస్తూ స్థానికంగా ఉన్న దుకాణాలపై రెక్కీ నిర్వహిస్తూ ఉంటాడు. అనంతరం తన స్నేహితులైన కుల్దీప్ శర్మ, మనోజ్ కుమార్, మహేందర్ సింగ్‌కు వివరాలు చెప్పి వారిని ఈ దొంగతనాలు చేసేందుకు పురిగొల్పుతాడు. అయితే వీరిని అరెస్ట్ చేసిన ఒకటో పట్టణ పోలీసులు వారి వద్ద నుంచి 469 గ్రాముల బంగారు అభరణాలు, 41 కేజీల వెండి ఆభరణాలు, ఒక లాప్‌టాప్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఎంతోకాలంగా పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న కరుడుగట్టిన నేరస్తులను ఏలూరు ఒకటో పట్టణ పోలీసులతోపాటు ప్రత్యేక టీం సంయుక్తంగా వీరిని అరెస్ట్ చేశారని తెలియజేశారు. లోకేశ్వరి జ్యువెలర్స్‌లో జరిగిన దొంగతనంతో పాటు మరో 10 నెలల్లో వీరిని నిందితులుగా గుర్తించామని అన్నారు. దీనితోపాటు ఆ నేరాల్లో ఉన్న బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలను రికవరీ చేశామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్‌తో పాటు జిల్లా అదనపు ఎస్పి అక్కసూరి చందర్రావు, ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్, సిఐలు ఆదిప్రసాద్, సుభాష్, సత్యనారాయణ, కోటేశ్వరరావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎస్వి అగ్రికల్చర్ కళాశాలకు బాంబు బెదిరింపు

ప్రజాశక్తి - ఎస్వియు క్యాంపస్ : స్థానిక శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలకు బాంబులు పెట్టామని కళాశాల మెయిల్ కి బాంబు బెదిరింపు వచ్చింది. హ్యూమన్ ఐఇడి బాంబు పేరుతో పేల్చేస్తామంటూ గురువారం ఉదయం కళాశాలకు మెయిల్ రావడంతో కళాశాల ఇన్చార్జ్ అసోసియేట్ డీన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన ఎస్ వి అగ్రికల్చర్ కళాశాల సిబ్బంది, కళాశాల అధికారులు తిరుపతి ఎస్పికి ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు అగ్రికల్చర్ కళాశాలకు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో చేరుకుని తనిఖీలు నిర్వహిం చారు. కేరళ రాష్ట్రం నుండి మెయిల్ వచ్చినట్టు కళాశాల సిబ్బంది వెల్లడించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | యూనియన్ బ్యాంక్ | అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం హురుప్ప ఆంధ్రాబ్యాంక్/ కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదిలాయించబడినది, అధీకృత అధికారిగా దిగువ చట్టం సదరు చట్టం నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిమేమగగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న ఖాతాలను, తదుపరి వడ్డీ ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 11-03-2025న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్డు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఇ-వేలం తేది & సమయం : 11-03-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : శ్రీ మట్టా చైతన్య, తండ్రి : టిబెట్, డి.నెం. 36-9-27, మట్టావారి వీధి, నెహ్రూ నగర్, లబ్బీపేట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఏపి - 520010.

బకాయి మొత్తం : ది. 31-12-2024 నాటికి రూ. 23,71,612.88/- (అక్షరాలా ఇరవై మూడు లక్షల డెబ్భై ఒక్క వేయి ఆరు వందల పన్నెండు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు **మాత్రమే**) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

విక్రయించాల్సిన స్థిరమైన సురక్షితమైన ఆస్తుల వివరాలు :
శ్రీ మట్టా టిబెట్ గారి కుమారుడు శ్రీ మట్టా చైతన్య గారి పేరిట ఏపి-521185, ఎన్‌టిఆర్ జిల్లా, నందిగామ మండలం, నందిగామ టౌన్, రైతుపేట, అదర్శ నగర్, గోవర్ధన గార్డెన్స్, డిజిటల్ డి.నెం. 203 & డి.నెం. 3-18, ఆర్.ఎస్. నెంబర్లు : 624/2ఎ, 624/2బి, 624/2డి, 624/2ఎఫ్ & 625/1బి వద్ద ప్లాట్ నెం. 8కి చెందిన 165 చ॥గ॥ల ఫిస్టర్డ్‌లోని నివాస స్థలము మరియు అందలి గల సెమీ ఫినిష్డ్ బిల్డింగ్. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4577/2021, తేది : 19-08-2021) ఆస్తికి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 9, పడమర : 40 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం : పొట్టూరి లక్ష్మణరావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం : ప్లాట్ నెం. 7. గూగుల్ కో ఆర్డినేట్స్ - 16.768140, 80.295920.

రిజర్వు ధర : రూ. 30,50,650/- ధరావత్తు : రూ. 3,05,065/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 30,506/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

తేది : 03-02-2025 — **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
ప్రదేశం : విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ**

రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
భారత ప్రభుత్వము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (బ్యాంకింగ్ విభాగం)
31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020, ఎ.పి.
ఫోన్: 0891-2957045, ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

R.P. No.380 of 2023 in OA No. 557 of 2018

కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, గుంటూరు
(ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ ద్వారా)
వర్సెస్
M/s. **కృష్ణ సాయి ట్రేడర్స్ మరియు ఇతరులు**

విషయం: ఇ-వేలం అమ్మకం వాయిదా ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా 03.12.2024 తేదీతో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ప్రకారం **https://www.bankeauctions.com** వెబ్‌సైట్‌లో 24.01.2025వ తేదీన జరుపవలసిన షెడ్యూలు ఆస్తుల ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం తేది 22.01.2025 నాటి వాయిదా ఉత్తర్వులు ప్రకారం **07.02.2025 నకు వాయిదా వేయడమైనది.** ధర్డ్ పార్టీ ఫైల్ చేసిన క్లెయిమ్ పిటీషన్ ధృష్ట్యా, షెడ్యూలు ఆస్తుల ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం తేది **21.02.2025 నకు వాయిదా వేయడమైనది.** తేది 03.12.2024 తో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ఇతర నియమనిబంధనలలో ఏ మార్పు లేదు.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.05-02-2025 న జారీచేయడమైనది)
(వి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు) రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : ప్లాట్ నెం. 59 మరియు 60-23, 22ఏ క్రాస్, 29వ మెయిన్ జిటిఎం 2ఏ స్టేజ్, బెంగళూరు-560076. www.vistaarfinance.com

డిమాండ్ నోటీసు

సెక్యురిటీజైషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, సెక్షన్ 13(2) కింద నోటీసు.

విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (విఎఫ్ఎస్‌పిఎల్) ద్వారా నోటీసు ఇవ్వడమేమనగా, **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** నుండి ఆస్తిపై రుణం పొందిన క్రింది రుణగ్రహీతలు మరియు రుణం యొక్క సమాన నెలవాయిదాలు (ఇఎమ్ఐలు) చెల్లించడంలో విఫలమయ్యారు మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి రుణ ఖాతా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. రుణగ్రహీతలు రుణాన్ని అందించడానికి స్థిరాస్తి యొక్క భద్రతను అందించారు వాటి వివరాలు దిగువన వివరించబడ్డాయి. రుణం యొక్క వివరాలు మరియు రుణగ్రహీతలు **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**కి చెల్లించవలసిన బకాయిలు మరియు మొత్తాలు కూడా ఇక్కడ క్రింద సూచించబడ్డాయి. దిగువసంతకందారు **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి కావడం వలన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలుపునది ఏమనగా ఈ నోటీసు వచ్చిన 60 రోజులలోపు వారి పేర్లకు వ్యతిరేకంగా సూచించిన బకాయిలను తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు తిరిగి చెల్లించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2022 (SARFAESI) చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (4) దిగువసంతకందారు అతనికి ఇవ్వబడిన అధికారాలలో ఏదైనా ఒకదానిని అమలు చేసి ఆస్తిని స్వాధీనం మరియు విక్రయించుకోవచ్చును. ఇక్కడ క్రింద వివరించిన ఆస్తితో వ్యవహరించవద్దని సాధారణ ప్రజలకు సూచించబడింది.

అకౌంట్ నం.	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల పేరు	లోను బకాయి మొత్తం (ఐఎన్ఆర్‌లో)	నాటికి బకాయి మొత్తం
0291SB ML00216	1. శ్రీ/శ్రీమతి. నరసింహ ప్రసాద కూరగంటి, 2. శ్రీ/శ్రీమతి.హేమజ అన్నపూర్ణ కూరగంటి	Rs. 34,76,589.16/-	08-01-2025

సెక్యూర్డ్ అసెట్స్ వివరణ : మచిలీపట్నం, మాచవరం, వలంద‌పాలెం, ఆర్.ఎస్.నం.281, సర్వే వార్డు-6, మున్సిపల్ వార్డు-16, డో.నం.16/494-3 వద్ద ఉన్న ఎసిసి రూఫ్ ఇంటి తో స్థిరాస్తి రెసిడెన్షియల్ ఇంటి సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధి 100 చ.గ.లు. (83-6 చ.మీ.లు.) **హద్దులు : ఉత్తరం :** ఇల్లు మరియు కైకాల లీల సుగుణమ్మ 33-3 అ.లు., **దక్షిణం :** ఇల్లు మరియు అలి సాహెబ

జగన్‌కు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మడం ఖాయం

- టిడిపి ఎమ్మెల్సీ యనమల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మడం ఖాయమని టిడిపి ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని 30 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లారన్నారు.

రూ.12 లక్షల కోట్లు అప్పులు పెట్టిన జగన్ వాటిని కూటమి ప్రభుత్వంపై నెడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక రంగాన్ని ఛిన్నాభిన్నం చేసి అన్ని రంగాలనూ అదపాతాళంలోకి నెట్టేసి ఇప్పుడు తమ ప్రభుత్వంపై విషం చిమ్మడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్సీ పి అనురాధా ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ విధ్వంసానికి గురైన రంగాలను చక్కదిద్దడంలో సిఎం చంద్రబాబు నిమగ్నమయ్యారని తెలిపారు. ఏడు నెలలకే కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం ఏమిటని టిడిపి నేత రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు. సొంత నియోజకవర్గం పులివెందులకే నీళ్లు ఇవ్వలేని జగన్.. కూటమిపై విమర్శలు చేస్తున్నారన్నారు.

మత్స్యకారుల ఉపాధికి 'లంగరు'

- పురోగతిలేని ఉప్పాడ ఫిషింగ్ హార్బర్
- మూడున్నరేళ్లుగా నత్తనడకన పనులు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ శివారు అమీనాబాద్ తీరంలో చేపట్టిన ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనుల్లో పురోగతి లేకపోవడంతో వేలాదిమంది మత్స్యకారుల ఉపాధి ప్రశ్నార్థకంగా మారింది. రూ.351 కోట్ల నిధులతో హార్బర్ నిర్మాణానికి 2,020 డిసెంబరులో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించిన రెండేళ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. కాంట్రాక్టు సంస్థ పనులను 2021 జూన్‌లో ప్రారంభించింది. 2023 జూన్ నాటికే పనులు పూర్తి కావాల్సి ఉండగా నిధుల విడుదలలో జాప్యం, నిర్దేశిత కాలంలో నాలుగుసార్లు తుపానులు రావడంతో పనుల్లో జాప్యమైందని అధికారులు చెబుతున్నారు. రూ.351 కోట్ల అంచనా వ్యయంతో 58 ఎకరాల్లో దీనిని నిర్మిస్తున్నారు. యు.కొత్తపల్లి, తొండంగి, కాకినాడ రూరల్ మండలాలకు చెందిన దాదాపు 2,500 మత్స్యకార కుటుంబాలు దీనిద్వారా ఉపాధి పొందే అవకాశం ఉంటుందని అధికారులు చెప్తున్నారు. ఏటా 30 వేల టన్నుల నుంచి 1.10 లక్షల టన్నులకు మత్స్య ఉత్పత్తి పెరుగుతుందని, రూ.890 కోట్ల చేపల ఉత్పత్తి అవుతుందని అంచనా. ఒకేసారి 2,500 బోట్లు నిలుపుకునే సామర్థ్యంతో నిర్మిస్తున్నారు. భారీ బోట్లను కూడా ఇక్కడ నిలుపవచ్చని అధికారులు చెప్తున్నారు. 20 టన్నుల కెపాసిటీగల శీతల గిడ్డంగులు, భారీ ట్యూనా చేపల ఫిష్ హ్యాండ్లింగ్ ప్యాకింగ్ షెడ్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, పెట్రోల్ బంకు, జెట్టీలు, వేలం ప్రాంగణం, చేపలు ఎండబెట్టుకునే యార్డు, ప్యాకింగ్ షెడ్లు, మత్స్యకారులకు శిక్షణా కేంద్రం, వలలు అల్లుకునే షెడ్లు, ఐస్ ప్లాంట్ నిర్మాణం సాగుతున్నాయి. ఇప్పటి వరకు 70 శాతం పనులు మాత్రమే జరిగాయి. ప్రస్తుతం పనులు నిలిచిపోయాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు మాత్రం కొనసాగుతున్నట్లుగా చెప్పుకొస్తున్నారు. కాకినాడ జిల్లాలో ఐదు తీరప్రాంత మండలాల్లో 36 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. సుమారు రెండు లక్షల మంది మత్స్యకారులు ఉన్నారు. వీరిలో దాదాపు 36 వేల మంది చేపల వేట ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. 467 మెకనైజ్డ్ బోట్లు, 3,780 మోటారు బోట్లు, 400 సంప్రదాయ బోట్లు ఉన్నాయి.

నిర్మాణంలో ఉన్న ఉప్పాడలోని హార్బర్ నిర్మాణం

గతేడాది మార్చికే పూర్తి కావాల్సి ఉన్నా...

ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఆసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ పర్యవేక్షణలో ఎంఆర్ కేఆర్ కనస్ట్రక్షన్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణాన్ని చేపట్టగా, గతేడాది మార్చి నాటికే పనులు పూర్తి కావాల్సి ఉంది. ఐదు దశల్లో ప్రాజెక్టు నిర్మాణం డిజైన్ చేశారు. ప్రధానంగా మూడో దశలో 800 మీటర్ల రన్నింగ్ మీటర్ల పొడవున నిర్మాణం చేపట్టారు. ఇప్పటి వరకూ ఈ పనులు 60 శాతంలోపే పూర్తి అయ్యాయి. నాలుగో దశలో భవనాలు, రోడ్లు, డ్రెయినేజీలు నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా, ఇప్పటి వరకు 10 భవనాలకు మాత్రమే స్లాబులు పూర్తయ్యాయి. ఇతర పనులు ఇంకా జరుగుతున్నాయి.

కాంపౌండ్ వాల్ 50 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ఐదో దశలో చేపట్టిన కోల్ట్ స్టోరేజ్, ఐస్ ప్లాంట్ల నిర్మాణం, 980 టన్నుల సామర్థ్యం గల గిడ్డంగులను, బోట్లు మరమ్మతు యార్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో జరుగుతున్న హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా టిడిపి కూటమి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న కంటైనర్

ఇద్దరు కార్మికులు దుర్మరణం

ప్రజాశక్తి - ఉంగుటూరు

జాతీయ రహదారి నాచు గుంట వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఊక లారీ జట్టు కార్మికులు దోమతోటి దేవమందిరం, గోగులమూడి విజయబాబు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. దీనికి సంబంధించి చేబ్రోలు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఆరుగొలనుకు చెందిన మృతులు ఊక లారీపై జట్టు కార్మికులుగా పని చేస్తున్నారు. బుధవారం రాత్రి హనుమాన్ జంక్షన్ నుంచి ఊక లోడుతో తాడేపల్లిగూడెం వెళ్లి దిగుమతి చేశారు. తిరుగు ప్రయాణంలో హనుమాన్ జంక్షన్ బయల్దేరగా ఆ లారీ ఉంగుటూరు మండలం నాచుగుంట వద్దకు రాగానే సుమారు రాత్రి రెండున్నర గంటల సమయంలో మరమ్మతుకు గురై నిలిచిపోయింది. దీంతో లారీని పక్కన పెట్టి డ్రైవర్ మరమ్మతులు చేస్తుండగా, జట్టు కార్మికులు దేవమందిరం, విజయబాబు లారీ వెనుక నిలబడి ఉన్నారు. ఆ సమయంలో తాడేపల్లిగూడెం నుంచి ఏలూరు వెపు వెళ్తున్న కంటైనర్ లారీ అతి వేగంతో వచ్చి లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టగా వీరు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భారత ప్రభుత్వ సంస్థ)

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

Notice Under Sec.13 (2) read with Sec.13 (3) of Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో ఆబ్లిగెంట్(లు) / హామీదారు(లు): 1(ఎ) మెస్సర్స్ అబ్బూరి ఇన్‌ఫ్రాటెక్, డి.నెం. 9/169, నర్సరావుపేట రోడ్డు, మెయిన్ రోడ్డు, కోమటినేనివారి పాలెం, గుంటూరు-522611. **1(బి) శ్రీ అబ్బూరి హనుమయ్య,** తండ్రి: చిన్న వెంకట సుబ్బయ్య, డి.నెం.1-33, గోవిందపురం, చిలకలూరిపేట-522611. **2(ఎ) శ్రీ అబ్బూరి శివ ప్రసాద్,** తండ్రి: అబ్బూరి హనుమయ్య, డి.నెం.1-33, గోవిందపురం, చిలకలూరిపేట-522611. **2(బి) శ్రీ అబ్బూరి సురేష్ బాబు,** తండ్రి: ఏ. హనుమయ్య, డి.నెం. 13-06-436/35, ఫ్లాట్ నెం 301, సీతా అనిషా రెసిడెన్సీ, లక్ష్మీ సగర్, రింగ్ రోడ్డు, మెహిదీపట్నం, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500028.

నేచర్ ఆఫ్ లిమిట్	ఎన్.పి.ఏ తేదీ.11.12.2018 నాటికి బకాయి మొత్తం(రూ.)	ది.31.12.2024 నాటికి పర్యంతని పడ్డీ	బ్యాంకు ఖర్చులు/ఛార్జీలు	బకాయి మొత్తం (రూ.)
OCC	Rs.2,32,50,174.00	Rs.1,90,97,571.76	Rs.2,88,922.00	Rs.4,26,36,667.76

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: 1. నర్సరావుపేట జిల్లా, చిలకలూరి పేట మండలం, నర్సరావుపేట రోడ్డు, కావూరు గ్రామం మరియు పరిధిలోని, డి.నెం.117/ఏపిలో శ్రీ అబ్బూరి సురేష్ బాబు మరియు అబ్బూరి శివ ప్రసాద్ గార్లకి చెందిన భూమి. విస్తీర్ణం ఎకరా 1.09 సెంట్లు భూమి, అమ్మకపు దస్తావేజు నెం.7624/2010, తేది: 13.09.2010 హద్దులు: **తూర్పు:** నాగభైరవ శివకుమారి గారి భూమి, **దక్షిణం:** నర్సరావుపేట రోడ్డు, **పడమర:** తళ్ళూరి వెంకటస్వామి గారి భూమి, **ఉత్తరం:** నాయుడు రోశయ్య గారి భూమి. **2. పార్ట్-1:** నర్సరావుపేట జిల్లా, చిలకలూరి పేట మండలం, నర్సరావుపేట రోడ్డు, గోవిందపురం శివారు, గంగన్నపాలెం పంచాయితీ, గోవిందపురం గ్రామం, డి.నెం.663/సి-సి లో అబ్బూరి హనుమయ్య గారికి చెందిన వాణిజ్య స్థలం. ఎకరా 0.50 సెంట్ల భూమి (సేల్ డీడ్: 15424/2008, తేది: 21/11/2008) దిద్దుబాటు దస్తావేజు నెం. 10280/2011, తేది: 17/06/2011, హద్దులు: **తూర్పు:** కోమటినేని విశ్వనాథం గారి భూమి, **దక్షిణం:** శ్రీరామమ్మ, **పడమర:** ఈ ఆస్తి యజమాని భూమి మరియు చల్లగుండ్ల సాంబయ్య గారి భూమి, **ఉత్తరం:** సామినేని వెంకటేశ్వర్లు గారి భూమి. **పార్ట్-2:** నర్సరావుపేట జిల్లా, చిలకలూరి పేట మండలం, నర్సరావుపేట రోడ్డు, కొమతినేనివారి పాలెం గ్రామం, గోవిందపురం శివారు, డి.నెం.663/సి-బి లో అబ్బూరి హనుమయ్య గారికి చెందిన వాణిజ్య స్థలం. ఎకరా 1.03 సెంట్ల భూమి (సేల్ డీడ్: 2440/1997, తేది: 04/04/1997) & దిద్దుబాటు దస్తావేజు నెం. 776/2016, తేది: 20/01/2011, హద్దులు: **తూర్పు:** మక్కేన పూర్ణచంద్రరావు, మద్దుకూరి శ్రీరాములు గార్ల భూమి, **పడమర:** మందార సుబ్బయ్య గారి భూమి మరియు ఆర్ & బి రోడ్డు కొంత వరకు, **ఉత్తరం:** చల్లగుండాల వెంకటేశ్వర్లు గారి భూమి, **దక్షిణం:** షేక్ అలీ షాహెబ్ గారి భూమి. **3.** నర్సరావుపేట జిల్లా, చిలకలూరి పేట మండలం, నర్సరావుపేట రోడ్డు, గంగన్నపాలెం గ్రామపంచాయితీ, గోవిందపురం శివారు గ్రామం, డి.నెం.663/ఏపి లో ఎకరా 0.96 సెంట్ల భూమి. అమ్మకపు దస్తావేజు నెం. 4519/2016, తేది: 31.03.2016. హద్దులు: **తూర్పు:** దరఖాస్తుదారుకి చెందిన భూమి (అబ్బూరి హనుమయ్య), **పడమర:** ఇంటూరు నాగేశ్వరరావు గారికి చెందిన భూమి, **ఉత్తరం:** నారాయణ గారికి చెందిన భూమి, **దక్షిణం:** నర్సరావుపేట నుండి చిలకలూరిపేట రోడ్డు.

అమ్మా/ అయ్యా,

విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి-నిర్ధర్త ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **OCC లోన్** అకౌంట్ క్రింద మా **హిందు కాలేజ్ క్యాంపస్ బ్రాంచ్,** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైన యడున మీ ఖాతాను **ది.11-12-2018**న నిరర్ధక ఆస్తిగా (NPA) వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు/ మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పంద రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి, తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవిని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము /డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

గమనిక: పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి 27-05-2019 తేదీన జారీ చేసిన మునుపటి డిమాండ్ నోటీసు ఉపసంహరించబడిందని దయచేసి గమనించండి.

తేది : 21-01-2025 అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టార్క్, లియాన్ దెబ్బకు శ్రీలంక విల విల

గాలే: రెండో టెస్ట్‌లోనూ ఆతిథ్య శ్రీలంక బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆస్ట్రేలియా బౌలర్లు స్టార్క్, లియాన్ విజృంభించడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక 9వికెట్ల నష్టానికి 229 పరుగులు మాత్రమే చేసింది. మిచెల్ స్టార్క్, నాథన్ లయోన్ తలో మూడు వికెట్లు తీసి శ్రీలంకను దెబ్బేశారు. మాథ్యూ కుహ్నేమన్ రెండు, ట్రవిస్ హెడ్ ఓ వికెట్ పడగొట్టారు. లంక ఇన్నింగ్స్‌లో దినేశ్ చండీమల్(74), కుసాల్ మెండిస్ (59నాటౌట్) అర్ధ సెంచరీలతో రాణించగా.. మిగతా ఆటగాళ్లంతా విఫలమయ్యారు. పథుమ్ నిస్సంక 11, దిముత్ కరుణరత్నే 36, ఏంజెలో మాథ్యూస్ 1, కమిందు మెండిస్ 13, ధనంజయ డిసిల్వ 0, రమేశ్ మెండిస్ 28, ప్రభాత్ జయసూర్య 0, నిషాన్ పెయిరిస్ డకౌట్ అయ్యారు. కుసాల్ మెండిస్‌కు జతగా లహీరు కుమార(0) క్రీజ్‌లో ఉన్నాడు. లంక ఇన్నింగ్స్‌లో ముగ్గురు డకౌట్ అయ్యారు. టెస్ట్ సిరీస్ అనంతరం ఫిబ్రవరి 12, 14న కొలంబో వేదికగా శ్రీలంక, ఆస్ట్రేలియా మధ్య రెండు వన్డేలు జరుగనున్నాయి. అనంతరం ఆసీస్‌జట్టు నేరుగా పాకిస్తాన్‌కు వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు వెళ్లనుంది. ఆసీస్ తొలి మ్యాచ్‌ను 22న లాహోర్ వేదికగా ఇంగ్లండ్‌తో ఆడనుంది.

వన్డేలకు స్టాయినీస్ గుడ్‌బై

- ఛాంపియన్స్ ట్రోఫీకి కమిన్స్, హేజిల్‌వుడ్ దూరం
- ఆస్ట్రేలియా జట్టుకు గట్టి ఎదురుదెబ్బ

సిడ్నీ: ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ మార్కస్ స్టాయినీస్ సంచలనం నిర్ణయం తీసుకున్నాడు. వన్డే ఫార్మాట్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు గురువారం వెల్లడించాడు. టి20 ఫార్మాట్‌పై దృష్టి సారించాలని అనుకుంటున్నట్లు రిటైర్మెంట్ ప్రకటన అనంతరం వెల్లడించాడు. ఆస్ట్రేలియా తరపున వన్డే జెర్సీ ధరించడం అద్భుతమైన ప్రయాణం. ప్రతి ఒక్క క్షణాన్ని ఆస్వాదించా.. అందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా' అని తెలిపాడు. అలాగే ఒక ఫార్మాట్‌కు గుడ్ బై చెబితే మిగిలిన ఫార్మాట్‌లపై దృష్టి పెట్టడానికి సమయం సరిపోతుందని నమ్ముతున్నట్లు తెలిపాడు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి ముందు ఆస్ట్రేలియాకు గట్టి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. గాయాల కారణంగా ఆ జట్టు స్టార్ ఆటగాళ్లంతా ఒక్కొక్కరుగా మెగా టోర్నీ నుంచి వైదొలుగుతున్నారు. తొలుత మిచెల్ మార్ష్ వైదొలగగా.. తాజాగా ఫాస్ట్ బౌలర్లు పాట్ కమిన్స్, జోష్ హాజిల్‌వుడ్ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పుకున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా(సిఎ) వెల్లడించింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియా మొత్తం నలుగురు ఆటగాళ్ల సేవలను కోల్పోయింది. ఈ నలుగురికి ప్రత్యామ్నాయ ఆటగాళ్లను ప్రకటించాల్సి ఉంది. రేసులో కూపర్ కన్నోలీ, బ్యూ వెబ్‌స్టర్, సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్ ముందువరసలో ఉన్నారు.

'డ్రాగన్'లో ఇద్దరు మలయాళ నటులు

'దే'వర' సినిమా తర్వాత ఎన్టీఆర్ నటిస్తున్న సినిమా 'వార్ 2'. గత కొన్నిరోజులుగా ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. ఆ తర్వాత ఎన్టీఆర్‌తో ప్రశాంత్‌నీల్ 'డ్రాగన్' (పేరు పరిశీలనలో ఉంది)లో సినిమాను తెరకెక్కిస్తున్నారు. కథానాయికగా 'సప్త సాగరాలు దాటి' ఫేమ్ రుక్మిణి వసంత్ నటిస్తున్నారు. మరో రెండు కీలక పాత్రల కోసం ఇద్దరు మలయాళ నటులను అవకాశం దొరికింది. వీరిలో బిజుమీనన్, టొవినోథామస్‌లు ఉన్నారు. వీరిద్దరూ మలయాళ పరిశ్రమలో ఉత్తమ నటులుగా పేరుంది.

తాజాగా టొమినోథామస్..డైరెక్టర్ ప్రశాంత్‌నీల్‌తో కలిసిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో బాగా ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే 'మిన్నల్ మురళి', '2018', 'ఎఆర్ఎం' సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో మంచి పేరు సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మైత్రీ మూవీస్, ఎన్టీఆర్ సంస్థలు ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. 'డాగన్' పేరు పరిశీలనలో ఉంది. 2026 సంక్రాంతికి ఈ సినిమా విడుదల చేయాలని చిత్ర యూనిట్ నిర్ణయించింది.

'లైలా' ట్రైలర్ విడుదల

విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటించిన 'లైలా' సినిమా ట్రైలర్ విడుదలైంది. సోనూ, లైలా (లేడీగెటప్) అనే రెండు పాత్రల్లో విశ్వక్‌సేన్ కనిపించనున్నారు. రామ్‌నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను సాహూ గారపాటి నిర్మించారు. ఆకాంక్షశర్మ కథానాయిక. లియోన్‌జేమ్స్ సంగీతాన్ని అందించారు. ఈనెల 14న ఈ సినిమా విడుదల కానుంది. ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్నారు.



రెంటాల జయదేవ్‌ను సత్కరిస్తున్న సినీరంగ ప్రముఖులు

ఇక నుంచి ఏటా ఉత్తమ నటీనటులకు సన్మానాలు

హైదరాబాద్‌లో గురువారం జరిగిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో ప్రతినిధులు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏటేటా ఫిబ్రవరి ఆరోతేదీన తెలుగు సినిమా దినోత్సవంగా సినీనటీనటుల ఇళ్లపైనా, థియేటర్లపైనా సినిమా జెండాలు ఎగురవేయాలనీ, ఛాంబర్ తరపున ఉత్తమ ప్రదర్శన చిత్రాలు, నటీనటులకు అవార్డులు, పద్మ వంటి అవార్డులు పొందిన వారందరికీ సన్మానాలు చేయాలని నిర్ణయించారు. జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణకు అప్పగించారు. ఈ సమావేశంలో ప్రముఖ సినీనటుడు మురళీమోహన్, దామోదర్‌ప్రసాద్, ప్రసన్నకుమార్, పరుచూరి గోపాలకృష్ణ, వీరశంకర్, మాదాల రవి తదితరులు మాట్లాడారు. అనంతరం సినీరంగ ప్రముఖులకు సత్కారాలు జరిగాయి.సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ్‌ను ఘనంగా సత్కరించారు.

మైసూరులో రామ్‌చరణ్ చిత్రం షూటింగ్

కథానాయకుడు రామ్‌చరణ్ ప్రస్తుతం 'ఆర్‌సి 16' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఆయన నటిస్తున్నారు. బాలీవుడ్‌కు చెందిన జాన్వీకపూర్ కథానాయిక. ఈ సినిమా షూటింగ్ గత కొన్నిరోజులుగా కొనసాగుతోంది. షూటింగ్ ప్రాంతంలో తనతోపాటు కుమార్తె క్లీంకారతో ఉన్న ఫొటోలను రామ్‌చరణ్ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. తన కుమార్తెను ఎత్తుకుని షూటింగ్ ప్రాంతాన్ని చూపుతున్న చిత్రమిది. దీనిని చూసిన అభిమానులు అభినందనలతో కూడిన పోస్టులు పెడుతున్నారు. ఈ పోస్ట్ చూసిన ఉపాసన కామెంట్ చేశారు. ఫోమో అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చారు. మరో కథానాయకుడు వరుణ్‌తేజ్ సైతం లవ్ సింబల్ పోస్ట్‌పెట్టారు. ఈ మూవీ షూటింగ్ తొలి షెడ్యూల్ కర్ణాటకలోని మైసూర్‌లో జరుగుతోంది. ఇక్కడ రామ్‌చరణ్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఉప్పెన సినిమా తరువాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం ఇదే. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న మొదటి సినిమా కూడా ఇదే. మైత్రీమూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భారత ప్రభుత్వ సంస్థ)

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

Notice Under Sec.13 (2) read with Sec.13 (3) of Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో ఆబ్లిగెంట్(లు) / హామీదారు(లు): 1.(ఎ) మెస్సర్స్ సాయి మాధవ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం. 581/1, 2, 3, 4 & 5, కొచ్చెర్ల గ్రామం, ఏపూరు మండలం, పల్నాడు జిల్లా, ఏపి. మెస్సర్స్ సాయి మాధవ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్. రిజిస్టర్డ్ కార్యాలయం: ఫ్లాట్ నెం.ఎస్1, శ్రీ లక్ష్మి అపార్ట్‌మెంట్స్, 6వ లేన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఏపి-522006. **1.(బి) శ్రీ పరుచూరి మాధవరావు,** తండ్రి: గోపాల కృష్ణయ్య (మేనేజింగ్ డైరెక్టర్), డి.నెం.1-176, చిన్నకొండ్రుపాడు గ్రామం, నడింపాలెం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా, ఏపి-522019. **1.(సి) శ్రీ పరుచూరి నాగ రాజ కుమార్,** భర్త: మాధవ రావు (డైరెక్టర్), డి.నెం. 1-176, చిన్నకొండ్రుపాడు గ్రామం, నడింపాలెం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా, ఏపి-522019. **హామీదారు/లు: 2(ఏ) శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ,** తండ్రి: మాధవ రావు, ఫ్లాట్ నెం. ఎస్1, శ్రీ లక్ష్మి అపార్ట్‌మెంట్స్, 6వ లేన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఏపి-522006. **2(బి) శ్రీమతి పరుచూరి వెంకట శ్రీ లక్ష్మి,** భర్త: సునీల్ కృష్ణ, ఫ్లాట్ నెం. ఎస్1, శ్రీ లక్ష్మి అపార్ట్‌మెంట్స్, 6వ లేన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఏపి-522006.

నేచర్ ఆఫ్ లిమిట్	ఎన్.పి.ఏ తేది.28-10-2022 నాటికి బకాయి మొత్తం(రూ.)	ది.31.12.2024 నాటికి పర్యంతని పడ్డీ	బ్యాంకు ఖర్చులు/ఛార్జీలు	బకాయి మొత్తం (రూ.)
CCGEN - 508805010060023	Rs.3,65,00,000.00	Rs.92,81,542.08	Rs. 3,73,355.00	Rs.4,61,54,897.08
TL -009 - 508806390010072	Rs.12,94,505.08	Rs.2,92,793.36		Rs.15,87,298.44
TL -005 - 508806350000025	Rs.26,53,000.00	Rs.9,55,958.19		Rs.36,08,958.19
TL -009 - 508806390010045	Rs.2,67,51,423.07	Rs.62,08,900.69		Rs.3,29,60,323.76
TL -001 - 508806310000005	Rs.39,84,000.00	Rs.14,46,449.88		Rs.54,30,449.88
TL -005 - 508806350000023	Rs.13,76,000.00	Rs.4,95,750.10		Rs.18,71,750.10
TL -009 - 508806390010046	Rs.3,17,99,752.33	Rs.73,56,882.15		Rs.3,91,56,634.48
Grand Total	Rs.10,43,58,680.48	Rs.2,60,38,276.45	Rs. 3,73,355.00	Rs.13,07,70,311.93

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: 1) ఏపి, పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ సబ్‌జిల్లా, ఏపూరు మండలం, కొచ్చెర్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ఆన్‌లైన్ అడంగల్-1బి, ఎకరా 16.15 స

ప్రసంగమంతా ప్రతిపక్షాలపై అభండాలే !

- రాజ్యసభలో ప్రధాని మోడీతీరు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గురువారం రాజ్యసభలో ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన ప్రసంగమంతా ప్రతిపక్షాలపై అభాండాలు వేయానికే కేటాయించారు. దేశంలో సమస్యలను ప్రస్తావించకుండా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. సమాజంలో కాంగ్రెస్ కులమత ద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం రాజ్యసభలో మోడీ ప్రసంగించారు. నేషన్ ఫస్ట్ తమ విధానమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 2014 తరువాత దేశం ఒక కొత్త నమూనాను చూసిందని చెప్పారు. కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయని విమర్శించారు. తాము బాబా సాహెబ్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లి పేదలకు సహాయం చేస్తున్నామని తెలిపారు. అలాగే, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధికి తాము ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. మొదటిసారి వ్యాపారంలోకి వస్తున్న వారికి ముద్ర పథకంతో ఎలాంటి హామీ లేకుండా రుణం ఇస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా, భవిష్యత్తు పనుల కోసం మనందరికీ మార్గదర్శకంగా ఉందన్నారు.

చరిత్రను పరిశీలిస్తే కాంగ్రెస్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ద్వేషించిందని, ఆయనపై ఎంత కోపంగా ఉందో మనకు తెలుస్తుందని అన్నారు. బాబా సాహెబ్‌ను భారతరత్నకు ఎప్పుడూ అర్హులుగా పరిగణించలేదన్నారు. కానీ ఈ దేశ ప్రజలు బాబా సాహెబ్ భావాలను గౌరవిస్తుండటంతో ఈ సమయంలో కాంగ్రెస్ తప్పక జై భీమ్ అనాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు. నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ముంబయిలో కార్మికుల సమ్మె జరిగిందని, అప్పుడు ప్రముఖ గీత రచయిత మజ్రూహ్ సుల్తాన్‌పురి బానిస అనే పాటను పాడారని, దీంతో నెహ్రూ ఆయనను జైల్లో పెట్టారని విమర్శించారు. ప్రముఖ నటుడు బలరాజ్ సాహ్ని ఊరేగింపులో పాల్గొంటే ఆయనను కూడా జైల్లో పెట్టారని పేర్కొన్నారు. లతా మంగేష్కర్ సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్ ఆల్ ఇండియా రేడియోలో వీర్ సావర్కర్‌పై ఒక కవిత పఠించాలని అనుకున్నారని, దీంతో ఆయన్ను ఆకాశవాణి నుంచి బహిష్కరించారని తెలిపారు. కాంగ్రెస్ హయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసిందన్నారు.

కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగాన్ని తుడిచి పెట్టారని, రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రముఖ కళాకారుడు దేవ్ ఆనంద్‌ని అత్యవసర పరిస్థితికి మద్దతు ఇవ్వమని కోరారని, దేవ్ ఆనంద్ నిరాకరించడంతో దూరదర్శన్‌లో దేవ్ ఆనంద్ సినిమాలు నిషేధించారని అన్నారు. అలాగే, కిషోర్ కుమార్ కాంగ్రెస్ తరపున పాడటానికి నిరాకరించారని, దీంతో ఆల్ ఇండియా రేడియోలో కిషోర్ పాటలను నిషేధించిందని తెలిపారు.

పెండింగ్ బిల్లుల ఆమోదానికి మూడేళ్లేందుకు?..

- తమిళనాడు గవర్నర్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను నిలిపివేయడంపై మండిపడింది. బిల్లుల ఆమోదానికి మూడేళ్ల ఎందుకు పట్టిందని ప్రశ్నించింది. అసెంబ్లీ ఆమోదించిన పలు బిల్లులను గవర్నర్ క్లియర్ చేయకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన తాజా పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. గవర్నర్ ఆర్ఎన్ రవి తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించింది. బిల్లును తిరిగి పంపేందుకు గవర్నర్ కారణాలు చెప్పకూడదా? అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లును రాష్ట్రపతికి గవర్నర్ పంపవచ్చా? గవర్నర్ అన్ని రకాల బిల్లులను రాష్ట్రపతికి పంపవచ్చా? గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి కాలపరిమితిని నిర్ణయించవచ్చా? అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లుకు గవర్నర్ ఆమోదం ఇవ్వాల్సిన అవసరం ఉందా? రాష్ట్రపతి నుంచి ఏమి ఆశించాలి? అని ప్రశ్నలు అడిగింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. నేటి విచారణలో తమ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని గవర్నర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.

జన్మత: పౌరసత్వం రద్దు ఉత్తర్వుల అమలుపై స్టే

గ్రీన్‌బెల్ట్ : జన్మత: పౌరసత్వం లభించడాన్ని రద్దు చేస్తూ అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన ఆదేశాల అమలును నిలుపుచేస్తూ ఫెడరల్ జడ్జి ఒకరు బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పౌరసత్వం అనేది అత్యంత విలువైన హక్కని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంలోని 14వ సవరణకు ట్రంప్ ప్రభుత్వం చెప్పిన భాష్యాన్ని ఈ దేశంలోని ఏ న్యాయస్థానం కూడా ధృవీకరించడం లేదని డిస్ట్రిక్ట్ జడ్జి దెబొరా బోర్డ్‌మన్ చెప్పారు. ఈ తరహా ఆదేశాలు జారీ చేసిన మొదటి కోర్టు ఇది కాదన్నారు. పౌరసత్వమనేది జాతీయస్థాయిలో ఆందోళన కలిగించే అంశమని, దీనికి ఒకే రకమైన విధానం వుండాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేస్తేనే కక్షిదారులకు పూర్తి ఉపశమన కలుగుతుందని వ్యాఖ్యానించారు. తన రూలింగ్ చదివి వినిపించిన తర్వాత దీనిపై అప్పీల్ చేస్తారా అని న్యాయమూర్తి, ప్రభుత్వ అటార్నీని ప్రశ్నించారు. వెంటనే దీనిపై నిర్ణయం తీసుకునే అధికారం తనకు లేదని ఆయన చెప్పారు. ట్రంప్ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన వారంలోనే ఈ ఆదేశాలపై అమలును తాత్కాలికంగా నిలుపు చేస్తూ ఫెడరల్ జడ్జి ఉత్తర్వులిచ్చారు. ఆ తాత్కాలిక గడువు గురువారంతో ముగియనున్న నేపథ్యంలో న్యాయమూర్తి బోర్డ్‌మన్ ప్రాథమిక ఇంజక్షన్ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ కేసులోని అంశాలను పరిష్కరించేవరకు ప్రభుత్వ ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈలోగా ట్రంప్ ప్రభుత్వం కావాలంటే దీన్ని అప్పీల్ చేసుకోవచ్చు. ట్రంప్ చర్యను నిరసిస్తూ మొత్తంగా 22 రాష్ట్రాలు, ఇతర సంస్థలు కేసులు నమోదు చేశాయి. ఈ వారంలో ఇతర కేసుల విచారణలు, ఉత్తర్వులు కూడా వెలువడే అవకాశం వుంది.

ప్రత్యామ్నాయ బడ్జెట్ ప్రతిపాదనలకు మద్దతు

- 14 నుండి 20 వరకు వ్యవసాయ కార్మికుల నిరసనలు
- ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి. వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు వామపక్షాలు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు మాత్రమే ప్రజలకు ఉపయోగ పడతాయని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. బిలినియర్లపై 4 శాతం పన్ను విధించడంతో వచ్చే ఆదాయాన్ని ఉత్పత్తి తరగతుల అభివృద్ధి కోసం ఖర్చు చేసే అవకాశం ఉందని అన్నారు. "మోడీ ప్రభుత్వం కంటే ముందు 30 వేల కోట్లు ఆస్తులు ఉన్న అదానీ ఇప్పుడు 12 లక్షల కోట్లకు ఎలా సంపాదించారు?, అలాగే అంబానీ, టాటా, బిర్లా లాంటి కార్పొరేట్లకు లక్షల కోట్లు వచ్చాయి. అవి శ్రామికుల సంపద కాబట్టి వారిపై పన్ను వసూలు చేసే సంక్షేమ పథకాలకు వినియోగించాలి" అని అన్నారు. "అలాగే ప్రజల కొనుగోలు శక్తిని పెంచే విధంగా కేంద్ర బడ్జెట్ లేదు. గ్రామాల్లో భూమిపై ఆధారపడే వారికి హక్కులు ఇవ్వకుండా కొనుగోలు ఎలా పెరుగుతుంది" అని అన్నారు. మాట్లలో గురజాడను గుర్తు చేసి చేతల్లో కార్పొరేట్లకు కొమ్ము కాసారని విమర్శించారు. ఫిబ్రవరి 14 నుండి 20 వరకు జరిగే నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు.

బేడీలతో భారతీయులు !

- వీడియో షేర్ చేసిన అమెరికా అధికారి
- మిషన్ సక్సెస్ అంటూ వ్యాఖ్యలు

వాషింగ్టన్ : అమెరికాలో చట్టబద్ధమైన పత్రాలు లేకుండా నివసిస్తున్న భారతీయుల్లో మొదటి బ్యాచ్‌ను తీసుకుని అమెరికా విమానం భారత్‌కు వచ్చిన వేళ వారిపట్ల అమెరికా ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిపక్షాలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశాయి. అలాంటిదేమీ లేదంటూ కేంద్రం దాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం కూడా చేసింది. ఈ నేపథ్యంలో అమెరికా అధికారి ఒకరు కాళ్ళకు, చేతుళ్ళకు బేడీలు వేసిన భారతీయుల వీడియోనొకదాన్ని షేర్ చేశారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది.

అమెరికా సరిహద్దు గస్తీ బృందం (యుఎస్ బోర్డర్ పెట్రోల్) చీఫ్ మైఖేల్ డబ్ల్యు బాంక్స్ 24 సెకన్ల నిడివి గల వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు. దానితో పాటు తన ప్రకటన కూడా జతపరిచారు. "చట్టవిరుద్ధంగా అమెరికాలో నివసిస్తున్న వారిని విజయవంతంగా భారత్‌కు తిప్పి పంపించాం. సైనిక రవాణా విమానాన్ని ఉపయోగించి అంత దూరం, దాదాపు 24గంటల పాటు ప్రయాణించి వారిని గమ్యానికి తిప్పి పంపించగలిగామంటే ఇమ్మిగ్రేషన్ చట్టాల అమలు పట్ల మా నిబద్ధత స్పష్టమవుతోంది." అని ఆ ప్రకటనలో వ్యాఖ్యానించారు. ఆ వీడియోలో సి-17 రవాణా విమానం వెనుక తలుపు తెరిచి వుండగా, పెద్ద కార్గోను ఎక్కించారు. ఆ తర్వాత వరుసగా కొంతమంది విమానంలోకి ఎక్కుతుండడం కనిపిస్తోంది. వీడియో ముందుకు సాగుతున్న కొద్దీ విమానంలోకి ఎక్కుతున్న వారి కాళ్ళకు సంకెళ్ళు వేసినట్లు ఆ వీడియోలో కనిపిస్తోంది. కరడుగట్టిన నేరస్తులు, యుద్ధ ఖైదీలను తరలించేటపుడు సాధారణంగా కనిపించే పరిస్థితులు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి.

9 నెలల్లో అన్నీ వైఫల్యాలే

మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని చెబుతూ హామీలను ఎత్తేసే ప్రయత్నం చేస్తూ వంచిస్తున్నాడని విమర్శించారు. వైసిపి హయాంలో తలసరి ఆదాయంలో 18వ స్థానం నుండి 15వ స్థానానికి, పారిశ్రామిక రంగ ఉత్పత్తుల విలువలో 11వ స్థానం నుండి 9వ స్థానానికి వెళ్లామని చెప్పారు. చంద్రబాబు దిగిపోయే నాటికే ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, ప్రభుత్వం కట్టాల్సిన వడ్డీరేటు ఎక్కువగా ఉందని తెలిపారు. చంద్రబాబు మీద నమ్మకం సన్నగిల్లడంతో దావోస్‌లో ఎవరూ ఎంఓయులు చేసుకోలేదని, పక్కనే ఉన్న తెలంగాణా, మహారాష్ట్రతో చేసుకున్నారని పేర్కొన్నారు. పోలవరం ఎత్తును 41.15 మీటర్లకు పరిమితం చేశారని, నిధులు కూడా తగ్గించారని తెలిపారు. ఇంకా రూ.12,157 కోట్లు మాత్రమే ఇస్తామని చెప్పారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం కార్పొరేటర్లు, కౌన్సిలర్లు లేనిచోట కూడా అధికారపార్టీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నారని, ఇంతకంటే దారుణం మరొకటి లేదని అన్నారు. బెదిరించి, భయపెట్టి ఎల్లకాలం పాలన చేయలేయలేరని తెలిపారు. వైసిపి 2.0లో తమ పాలన అంటే ఏమిటో చూపిస్తామని తెలిపారు. పార్టీ మారే వారు కూడా ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. రాజకీయాల్లో గెలుపొటములు సహజమని, వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. అసెంబ్లీకి రాకపోతే సభ్యత్వం రద్దు చేస్తామని అంటున్నారని ఓ విలేకరి ప్రశ్నించగా ఏమిచేస్తారో చేసుకోనీయండని అన్నారు.

ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 10 కిలోల బంగారం పట్టివేత..

న్యూఢిల్లీ: ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమంగా రవాణా చేస్తున్న 10 కిలోల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇటలీలోని మిలాన్ నుంచి ఢిల్లీ వచ్చిన విమానంలో ఇద్దరి ప్రవర్తన అనుమానాస్పదంగా కన్పించడంతో వారి బ్యాగేజీలను స్కాన్ చేశారు. తనిఖీల్లో చేయగా.. ప్రత్యేకంగా డిజైన్ చేసిన బెల్ట్‌లలో ఇద్దరి వద్దా రూ.5 కిలోల చొప్పున వందలకొద్దీ బంగారు నాణేలు బయటపడ్డాయి. దీని విలువ రూ.7.8 కోట్ల పైనే ఉంటుందని అధికారులు అంచనా.

విజయగౌరి నామినేషన్ ర్యాలీలో మాజీ ఎమ్మెల్సీలు వితపు బాలసుబ్రమణ్యం, ఎంవిఎస్.శర్మ, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల నేతలు తదితరులు

కోలాహలంగా పిడిఎఫ్ అభ్యర్థుల నామినేషన్లు

మొదటిపేజీ తరువాయి

ఎంఎల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, ప్రస్తుత ఎంఎల్సీ పాకలపాటి రఘువర్మ విఫలమయ్యారన్నారు. అందుకే నేడు ఉపాధ్యాయులంతా పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విజయగౌరి గెలుపు తథ్యమన్నారు. అభ్యర్థి కె.విజయగౌరి మాట్లాడుతూ తనను గెలిపిస్తే విద్యారంగ పరిరక్షణకు కృషి చేస్తానని, సిపిఎస్ రద్దుకు గొంతెత్తుతానని తెలిపారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, ఎస్‌టియుఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్ఎస్.నాగమణి, టిఆర్.అంబేద్కర్, చినబ్బాయ్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు బలపర్చిన పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు (డివి రాఘవులు) ఏలూరు కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు. దీనికి ముందు భారీ ర్యాలీ నిర్వహించారు. ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్ నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు, కార్మిక, ప్రజాసంఘాల నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలొచ్చారు. ఏలూరులోని సిఐటియు కార్యాలయం నుండి ఫైర్ స్టేషన్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి కె.వెట్రిసెల్వికి డివి రాఘవులు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం సిఐటియు కార్యాలయం వద్ద నిర్వహించిన బహిరంగ సభకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.సుబాషిణి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి, శాసనమండలిలో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ కెఎస్.లక్ష్మణరావు, ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ ఇళ్ల వెంకటేశ్వర్లు, ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్సీ బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే శక్తి పిడిఎఫ్ అభ్యర్థులకు మాత్రమే ఉందన్నారు. స్వలాభం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడే అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. పాలకుల తప్పుడు విధానాలను ప్రశ్నిస్తున్నది, ప్రజా సమస్యలను శాసనమండలిలో లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నది, ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నది పిడిఎఫ్ ఎంఎల్సీలేనని వివరించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియు ఎటువంటి ఉద్యమం చేసినా రాజకీయాలతో సంబంధం లేకుండా పిడిఎఫ్ ఎంఎల్సీలు సహకరిస్తున్నారని, పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజాసంఘాల రాష్ట్ర నేతలు మంతెన సీతారాం, బి.బలరాం మాట్లాడారు.

దద్దరిల్లిన పార్లమెంట్

మొదటిపేజీ తరువాయి

నిరసనగా ప్లకార్డులు చేబూని నినాదాల హోరెత్తించారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కెసి వేణుగోపాల్, సమాజ్ వాది పార్టీ ఎంపిలు అఖిలేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, సిపిఎం ఎంపిలు జాన్ బ్రిట్టాస్, కె.రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. ప్రియాంక మాట్లాతుడూ విశ్వ గురువుగా చెప్పుకునే ప్రధాని మోడీ ఇప్పుడెందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. 'అమెరికా అధ్యక్షులు ట్రంప్, ప్రధాన మోడీ చాలా సన్నిహిత స్నేహితులంటారు. మరి ఇలాంటి సందర్భంలో ఎందుకు ట్రంప్‌తో మాట్లాడలేదు. మనవాళ్లను తీసుకురావడానికి ఒక విమానం పంపలేమా?. మనుషులతో ఇలాగే ప్రవర్తిస్తారా? ' అని ప్రశ్నించారు. దేశాన్ని విశ్వగురువుగా మార్చాలనే కలను చూపిస్తోన్న వారు ఇప్పుడెందుకు స్పందించడం లేదని అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. దేశ పౌరులను బానిసల తరహాలో చేతులకు బేడీలు వేసి, అమానవీయ పరిస్థితుల్లో తరలించడం సరికాదన్నారు. మనవాళ్లను బహిష్కరిస్తున్నారని ముందుగానే తెలిసినప్పుడు, కేంద్ర సర్కార్ ఎందుకు స్పందించలేకపోయిందని కాంగ్రెస్ ఎంపి గుర్జీత్ సింగ్ ఔజ్లా మండిపడ్డారు.

స్తంభించిన లోక్‌సభ...
రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్

అమెరికా నుంచి అమానవీయంగా భారతీయుల్ని వెనక్కిపంపడంపై చర్చకు పట్టుబడుతూ ప్రతిపక్ష ఎంపిలు లోక్‌సభలో వాయిదా తీర్మానం ఇచ్చారు. దేశ ప్రజల్ని మరింత అమానవీయంగా దిగజార్చకుండా, స్వదేశంలో, విదేశాలలో ప్రతి భారతీయుడి గౌరవాన్ని నిలబెట్టడానికి ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని తీర్మానంలో పొందుపరిచారు. అమెరికా పాల్పడిన అమానవీయతకు వ్యతిరేకంగా గురువారం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. ప్రధాని మోడీ స్పందించాలని, భారతీయులు ఆత్మగౌరవాన్ని కాపాడాలంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. దీంతో సభ వెంటనే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో పరిస్థితిలో ఎటువంటి మార్పు రాకపోవడంతో సభను మధ్యాహ్నం 3.30 గంటలకు వాయిదా వేశారు. మళ్లీ ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగడంతో సభ శుక్రవారానికి వాయిదా పడింది. మరోవైపు రాజ్యసభ కూడా ఇదే తీరులో కొనసాగింది. గురువారం రాజ్యసభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్షాలు ఆందోళనతో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైంది. మరోసారి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు ఆందోళన నేపథ్యంలో విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

వలసదారులను పంపడం కొత్తేమీ కాదు : జై శంకర్

సరైన పత్రాలు లేని వలసదారులను స్వదేశానికి పంపడం నేడు కొత్తేమి కాదని విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఇది ఆ దేశ ప్రామాణిక విధానమని అన్నారు. విమానంలో వారిని తిరిగి తీసుకు వస్తున్న తరుణంలో వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం మాత్రం సరికాదని మంత్రి అభిప్రాయపడ్డారు. విదేశాలల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు తేలితే తమ పౌరులను తిరిగి తీసుకు రావడం అన్ని దేశాల ప్రాథమిక బాధ్యత అని మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. అయితే ఇలా దేశం నుంచి వెనక్కి పంపుతోన్న వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా ఉండాలని, అమెరికా అధికారులతో తాము సంప్రదింపులు జరుపుతామని ఆయన తెలిపారు.

చేతులకు బేడీలతో నిరసన చేస్తున్న ప్రతిపక్ష ఎంపిలు

Bank of India
Relationship beyond banking

విజయవాడ జోనల్ ఆఫీస్
#31-23-1A, పివిఆర్ కాంప్లెక్స్, ఫస్ట్ ఫ్లోర్, BSNL భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ-520004, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 0866-2467758/ 2467786

SARFAESI యాక్ట్, 2002 & అందులో పొందుపరచిన రూల్స్ క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు రుణగ్రహీతలు & హామీదారులు చట్టబద్ధ వారసులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారి భౌతికంగా/నిర్మాణాత్మకముగా స్వాధీనం చేసుకొని క్రిందం తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి ఒక్కొక్క ఖాతాలో ప్రత్యేకంగా తెలిపినట్లు బకాయిల వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ బకాయిలు వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను "**ఏది ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో మరియు అక్కడ ఏదైతే ఎలా ఉందో అది అలానే**" పద్ధతిపై విక్రయించబడును. రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలుపబడినవి. తెలిసినంతవరకు తాకట్టు రుణభారములతో ఏవైనా ఉంటే వాటితో కలిపి స్థిరాస్తి వివరణ ఈ క్రింది విధంగా ఉన్నవి.

అమ్మకం తేది & సమయం: 10-03-2025 ఉ|| 10.00 గం.ల నుండి సా|| 5.00 గం. వరకు
((ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-

1) ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇంకుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు దిగువ తెలుపబడిన విధముగా రికవరీ డిపార్ట్‌మెంట్ లేదా విడివిడిగా ఒక్కొక్క ఖాతాకు ఇవ్వబడిన సంప్రదింపు వివరాలు ప్రకారం బ్యాంక్ యొక్క సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. 2) సాధారణ ప్రజానీకమును /ఆసక్తి గల కొనుగోలుదారులను పెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీల వారి వ్యవ ప్రయాసాలు మరియు బాధ్యతపై లేదా ఇంకుకు సంబంధించి ఏదేని థర్డ్ పార్టీతో సాధారణ ప్రజలు/ఆసక్తి గల కొనుగోలుదారులు లావాదేవీలు జరుపుట/ఏదేని వ్యవహారించుట కొరకు బ్యాంక్ వారు బాధ్యతవహించరు/బాధ్యులుకారు/జవాబుదారి కారు. 3) ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము + వర్తించు పన్నులు (స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తము రసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను), 4) బ్యాంకుకు తెలియనంతను, ఏదైన ఎస్ఆర్ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏదైన నిషేధములున్నపుడు కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే బాధ్యత వహించవలెను.

క్ర. సం.	బ్రాంచ్ పేరు, రుణగ్రహీతలు / హామీదారులు / రుణగ్రహీతలు & హామీదారుల యొక్క చట్టబద్ధ వారసుల పేరు మరియు చిరునామా, తదుపరి వడ్డీతో మొత్తము బకాయి, డిమాండ్ నోటీసు తేది (సెక్షన్ 13(2) క్రింద), స్వాధీనత తేది (సెక్షన్ 13(4) క్రింద)
1	**చీరాల (బ్రాంచి:** శ్రీమతి వడ్డెపాటి కన్యాకుమారి మరియు హామీదారు: శ్రీ దేవరపల్లి రంగారావు. **డిమాండ్ నోటీసు తేది: 10-03-2022; స్వాధీనత నోటీసు తేది: 21-09-2022; బకాయిసొమ్ము: రూ.14,57,650.34 (అక్షరాల పద్నాలుగు లక్షల యాభై ఏడు వేల ఆరు వందల యాభై రూపాయలు మరియు ముప్పై నాలుగు పైసలు మాత్రమే)** + 28-02-2022 తేదీనుండి నెలవారీ వడ్డీతో వర్తించే వడ్డీ మరియు వ్యయాలు, ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరణ:** బాపట్ల జిల్లా (పూర్వము ప్రకాశం జిల్లా), చీరాల సబ్ జిల్లా, వేటపాలెం మండలం, కొత్తపేట గ్రామపంచాయతీ, యస్.నెం.177/3, వివేకానంద నగర్ కాలనీ, బ్లాక్ నెం.2, డి.నెం.2-8 నందు 485 చ.గ్రా. విస్తీర్ణముగల స్థలము. **ఆస్తికి హద్దులు: తూర్పు:** పంచాయతీ బజారు; **దక్షిణం:** కొమ్ముతోటి సామ్రాజ్య అరుణజ్యోతి యొక్క ఆస్తి; **పడమర:** మాల్యం మాణిక్యమ్మ యొక్క ఆస్తి; **ఉత్తరం:** కొమ్మనబోయిన వెంకటప్పయ్య యొక్క ఆస్తి. ఈ హద్దుల మధ్యలోని 485 చ.గ్రా. లేదా 405.50 చ.మీ.ల విస్తీర్ణముగల స్థల

మీ కోసం

కోడిగుడ్లు ఉడికించిన నీరు చల్లారిన తరువాత కుండీల్లో మొక్కలకు పోస్తే బాగా పెరుగుతాయి.

జీవన సారభం

సాధ్యం కాదు అనుకుంటే ఏ పనీ చేతకాదు. ప్రయత్నించి చూడాలి. గెలిస్తే సంతోషం, ఓడితే అనుభవం వస్తాయి.

కోరంగి అభయారణ్యం



హాయ్ ఫ్రెండ్స్,

నా పేరు బి. ఉమేష్‌కృష్ణ సంపత్. సంక్రాంతి సెలవులకు నేను, మానాన్న, వాళ్ల ఫ్రెండ్ కలిసి, కోరంగి వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లాం. ప్రవేశ మార్గంలోనే పర్యావరణాన్ని హాని కలిగించే ప్లాస్టిక్ బాటిల్స్‌కి అనుమతి లేదని సిబ్బంది చెప్పారు. గుబురుగా పెరిగిన మడ వృక్షాల మధ్య మా నడక సాగింది. చుట్టూ ఉన్న ప్రకృతి నాకు బాగా నచ్చింది. మేం అక్కడ చాలా చోట్ల ఫొటోలు దిగాం. బోటు షికారు కూడా చేశాం. అది నాకు ప్రత్యేక అనుభూతిని ఇచ్చింది. ఈ ప్రాంతం కాకినాడ యానాం మధ్య ఉంది. 15 కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉన్న ఈ ప్రదేశం, సుందర్బాన్ మడ అడవుల తరువాత 2వ అతి పెద్ద అభయారణ్యం. ఇక్కడ 269 జాతుల పక్షులు, 95 రకాల వలస పక్షులు చూడవచ్చు. నదీ సముద్ర సంగమ ప్రదేశం అయిన ఇక్కడ, పాదచారులు తిరిగేందుకు వీలుగా అడవంతా చెక్క వంతెన ఏర్పాటుచేశారు. కాకినాడని తుపాను, సునామీ నుండి కోరంగి మడ అడవులు కాపాడుతాయని నాన్న చెప్పారు. ఇక్కడ వృక్షజాలం, జంతుజాలం వైవిధ్యంగా ఉన్నాయి. ప్రతి మంగళవారం ఈ కేంద్రానికి సెలవు.

– బి ఉమేష్ కృష్ణ సంపత్,
8వ తరగతి,
శ్రీ ప్రకాష్ విద్యానికేతన్,
పాయకరావుపేట,
తాళ్లరేవు.

నేను గీసిన బొమ్మ

డి. శ్రవణ్ కుమార్,
7వ తరగతి, జడ్పీహెచ్ఎస్ నంగునూరు,
సిద్దిపేట.

తమాషా లెక్క

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న బాక్సులో ఉన్న అంకెలను ఎటు నుండి కలిపినా ఒకే సంఖ్య వస్తుంది. తమాషా చూడండి.

4	3	8
9	5	1
2	7	6

సేంద్రియ సాగులో ముందడుగు

జీవరాశి మనుగడకు మొక్కలు నుంచి వచ్చే కార్బన్ డ ఆక్సైడ్ ఎంతో కీలకం. పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో ముఖ్యమైంది. వరి, ఇతర కూరగాయలు, పండ్ల తోటల్లో క్రిమి సంహారక మందులు వాడితే ఆ తర్వాత వచ్చే ఫలాల నుంచి కొన్ని దుష్ప్రభావాలు మనకు వ్యాపిస్తాయి. తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే సమాజంలోని మిగతా వారు ఆరోగ్యంగా జీవించాలనే లక్ష్యంతో ఆర్గానిక్ పద్ధతుల్లో (ఎలాంటి క్రిమి సంహారక మందులు వాడకుండా) పంటలను సాగుచేస్తున్న వారు కూడా చాలామంది ఉన్నారు. అలాంటి వారిబాటలో స్వాతంత్ర్య సమరయోధులు మంతెన వెంకట సూర్యనారాయణరాజు తర్వాత ఆయన తనయుడు మంతెన వెంకట రవివర్మ, ఆయన చిన్న కుమార్తె మంతెన ఉమా శ్రీలక్ష్మి నడుస్తున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు మంతెన వెంకట సూర్యనారాయణ రాజు మొదట్లో ఆర్గానిక్ పద్ధతుల్లో పంటల సాగును ప్రారంభించారు. మన ప్రాంతంలో ఉండే పండ్ల మొక్కలే కాకుండా ఇతర దేశాలు, రాష్ట్రాల్లో లభ్యమయ్యే పండ్ల మొక్కలను కొనుగోలు చేసి తన ఇంటి పెరట్లో, మరో ఐదు ఎకరాల్లో వివిధ రకాల పండ్ల మొక్కలను 2016లో నాటారు. ముళ్ళ వంగ విత్తనాన్ని సేకరించి ఇంటి పెరట్లో పండిస్తున్నారు. తన పొలంలో నాటిన వివిధ రకాల మొక్కలు నేడు వృక్షాలుగా మారి నేడు మంచి ఫలాలను అందిస్తున్నాయి. వరి, వేరుశెనగ ఆహార పంటలను గత ఎనిమిదేళ్ళ నుంచి సాగు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు, మెళకువలు పాటించి సాగులో రాణించారు. ఆయన 2021లో అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన ఆశయాలను మనవరాలు మంతెన ఉమా శ్రీలక్ష్మి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రకృతివనంలో ఆహార పంటలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఓ వైపు వైద్యరంగంలో బీడిఎస్ కోర్సును చదువుతున్నారు.

ఔషధాలకు కేరాఫ్‌గా ప్రకృతివనం

తన ఇంటి పెరడే కాకుండా, ఐదెకరాల భూమిలో ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ఔషధ గుణాలున్న అనేక రకాలైన మొక్కలను పెంచుతున్నారు. చుట్టూ ఫెన్సింగ్, సాగునీటి కోసం చెరువును కూడా ఏర్పాటుచేశారు. కేవలం సేంద్రియ ఎరువులను మాత్రమే వినియోగిస్తున్నారు. వరి పొలంలో మామూలుగా 15 బస్తాలు దిగుబడి వస్తే ఇక్కడ దానికి రెట్టింపుగా 30 బస్తాలు వరకూ వస్తోంది. 40 రకాల మామిడి, హైబ్రీడ్ మామిడి చెట్లను పెంచుతున్నారు. రాసి ఉసిరి, జామ, సీతాఫలం వంటి చెట్లు దేశివాళీ పండ్ల మొక్కలతో పాటు విదేశీ పండ్ల రకాలైన డ్రాగన్ ఫ్రూట్, స్టార్ ఫ్రూట్ మొక్కలను సోషల్ ఫారెస్ట్‌లో పెంచుతున్నారు. వీటిలో కొన్ని కాపునకు రాగా మరికొన్ని మరికొన్ని పెరుగుతున్నాయి. పండ్లు చూడటానికి విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఇతర దేశాల్లో పండే ఈ డ్రాగన్ ఫ్రూట్ ఇటీవల మన రాష్ట్రంలో కూడా అంటుకట్టి వాణిజ్య పంటగా సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఇది విటమిన్లతో కూడిన బలవర్ధక ఆహారం. కాన్ బెర్రీ అనేది మన ప్రాంతంలో పెరిగే వాక్కాయ మొక్క జాతికి చెందింది. స్టార్ ఫ్రూట్ విదేశాల్లో మాత్రమే లభిస్తుంది. ఇందులో నీరు ఎక్కువగా ఉండటంతో దాహం తీర్చే గుణం ఉంది. మహారాష్ట్ర నుంచి హైబ్రీడ్ సీతాఫలాలు, హర్యానా నుంచి కమలమ్మ, ఇండోనేషియాలో పండే స్టార్ ఫ్రూట్ మలేషియా నుంచి పింక్ కొబ్బరి మొక్కలను కొనుగోలు చేసి పెంచుతున్నారు. తమిళనాడు రాష్ట్రం నుంచి హైబ్రీడ్ జీడిమామిడి, భాస్కర పసంద మామిడి, థాయిలాండ్ జామి, వివిధ రకాల రేగి పండ్లు పండ్లు బాగా కాపు కాస్తున్నాయి. కాయలు విరివిగా కాస్తున్నాయి. మూడు రకాల ఉసిరి మొక్కలు, కమరిక, దొండఉసిరి, కమలనిమ్మ, అంజూరతో పాటుగా సపోటా చెట్లను పెంచుతున్నారు.

పక్షుల కిలకిలలు

సెల్‌టవర్ల రేడియేషన్ ప్రభావంతో పిచ్చుకలు ఆవాసాన్ని కోల్పోతున్నాయి. పిచ్చుక జాతిని కాపాడుకోవాలనే లక్ష్యంతో తమ వంతుగా పక్షుల ఆవాసాన్ని పార్కులో ఏర్పాటు చేశారు. అడవి కుందేళ్లు, అడవి కోళ్ళు మొదలుకొని వివిధ రకాల పక్షులకు ఆవాసంగా ఏర్పాటు చేశారు. మూడు రకాల ఉసిరి, 21 రకాల పత్రితులు, 27 రకాల నక్షత్రతం మొక్కలు, కమరిక, దొండ ఉసిరి, కమలనిమ్మ, అంజూర పండ్ల చెట్లతో పాటు సపోటా, 40 రకాల మామిడి చెట్లు, హైబ్రీడ్ మామిడి చెట్లను పెంచుతున్నారు. రాసి ఉసిరి, జామ కాయలు మంచి రుచిగా కూడా ఉంటున్నాయి. వేగిస, వెదురు, మోదుగ, శంఖంపువ్వు, విప్పచెట్టు, మిరియాలపాదులు మంచి సుగంధాన్ని అందిస్తున్నాయి. అడవి, పండ్ల, ఔషధ మొక్కలు పెద్దవై మానులుగా తయారై చల్లటి నీడ నివ్వడమే కాక వాతావరణ కాలుష్యాన్ని కాపాడుతున్నాయి.

– గొట్టేటి శ్రీనివాసులు,
కాళ్ళ ప్రజాశక్తి విలేకరి,
పశ్చిమ గోదావరి జిల్లా,
సెల్ : 93971 39966

నాన్నకు మొక్కలు అంటే ఇష్టం
మంతెన వెంకట రవివర్మ

నేనూ వ్యవసాయం చేస్తున్నాను. నాన్న అయన అభిరుచి, ఆశయాలను కొనసాగించేందుకు ఐదెకరాల్లో నందనవనంగా తీర్చిదిద్దాం. పశువుల పెంట, గోమూత్రం వంటి వాటితో తయారు చేసిన ఎరువునే వినియోగిస్తున్నాం. రైతులందరూ పండ్ల తోటలు, కూరగాయలను సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తే ప్రజలకు ఆరోగ్యాన్ని అందించిన వాళ్లమవుతాం. ఏలూరు పాడు లయన్స్ క్లబ్, మంతెన వెంకట సూర్యనారాయణ రాజు సుభద్రయమ్మ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో రూ.70 వేలు విలువైన కంప్యూటర్, మోనిటర్, ప్రింటర్లను తహశీల్దార్ కార్యాలయానికి అందించాం. ఏలూరు జిల్లా కలిదిండి మండలం నరసింహ పురం గ్రామానికి 3వేల లీటర్ల కొత్త మంచినీటి ట్యాంకర్‌ను అందించాం.

తాతయ్య ఆశయాలను కొనసాగిస్తా

చిన్ననాటి నుంచి చెట్లన్నా, పొలాలన్నా తాతయ్య సూర్యనారాయణ రాజుకు అమితమైన ప్రేమ. తన ఇంటి పెరటి, పొలంలో మొక్కలు పెంచి వాటి సంరక్షణకు కృషిచేశారు. నేను కూడా అదే బాటలో పయనిస్తున్నా. భవిష్యత్తు అవసరాలను గుర్తించి మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉంది. ప్రకృతి పద్ధతిలోనే పండ్ల తోటలు సాగు చేస్తున్నా. ఓషధ మొక్కలు ఆరోగ్యానికి దివ్యౌషధంగా పనిచేస్తున్నాయి.

– మంతెన ఉమా శ్రీలక్ష్మి

ఆంధ్రకు ఒకేరోజు మూడు పతకాలు

గాయత్రికి స్వర్ణం, గణేశ్-హంసిని జంటకు రజతం
38వ జాతీయ క్రీడలు

డెహ్రాడూన్: 38వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ అథ్లెట్లు పతకాలు కొల్లగొడుతున్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఒక్కో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు దక్కాయి. ఆంధ్ర కానోయింగ్(వాటర్ స్పోర్ట్స్)లో నాగిడి గాయత్రి బంగారు పతకాన్ని చేజిక్కించుకుంది. 38వ జాతీయ క్రీడల్లో భాగంగా కె-1 స్లాలోమ్ ఈవెంట్‌లో 20ఏళ్ల గాయత్రి పతకాన్ని సాధించింది. కృష్ణాజిల్లా నాగాయలంక గ్రామానికి చెందిన మత్స్యకార కుటుంబానికి చెందిన గాయత్రి చిన్నప్పటినుంచే క్రీడలపట్ల ఆసక్తి కనబర్చేది. తొలుత తైక్వాండో క్రీడపట్ల మక్కువ ఉన్న గాయత్రి ఆ తర్వాత కానోయింగ్‌లో అద్భుత ప్రదర్శనను కనబర్చి జాతీయ క్రీడలకు ఎంపికై బంగారు పతకంతో సత్తా చాటింది. ఇక కాంపౌండ్ మిక్స్‌డ్ టీం ఈవెంట్‌లో తిరుమూరు గణేశ్ మణిరత్నం-సూర్య హంసిని జోడీ రజత పతకం గెలిచింది. ఫైనల్‌లో గణేశ్-సూర్య హంసిని టీమ్ 148-154 పాయింట్ల తేడాతో రిషభ్ యాదవ్-దీప్షిక(హర్యానా) జంట చేతిలో ఓడింది. కాంపౌండ్ పురుషుల వ్యక్తిగత విభాగంలో తిరుమూరు గణేశ్ మణిరత్నం కాంస్య పతకం సంపాదించాడు. వీరికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్విటర్(ఎక్స్)లో శుభాకాంక్షలు తెలిపారు.

శుభ్‌మన్ జోరు

శ్రేయస్, అక్షర్ అర్ధసెంచరీలు
తొలి వన్డేలో ఇంగ్లండ్‌పై భారత్ ఘన విజయం

శుభ్‌మన్ గిల్ (87 పరుగులు) 96బంతుల్లో 14ఫోర్లు)

నాగ్‌పూర్: ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్ ధనా ధన్ ఇన్నింగ్స్‌కి తోడు అక్షర్ పటేల్, శ్రేయస్ అయ్యర్ అర్ధసెంచరీలతో రాణించారు. దీంతో ఇంగ్లండ్ నిర్దేశించిన 249పరుగుల లక్ష్యాన్ని టీమిండియా కేవలం 38.4 ఓవర్లలోనే ఛేదించింది. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (87; 96బంతుల్లో 14ఫోర్లు), అక్షర్ పటేల్ (52; 47బంతుల్లో 6ఫోర్లు, సిక్సర్), శ్రేయస్ అయ్యర్ (59; 36బంతుల్లో 9ఫోర్లు, 2సిక్సర్లు) బ్యాటింగ్‌లో రాణించగా.. ఓపెనర్లు జైస్వాల్(15), కెప్టెన్ రోహిత్ శర్మ(2) నిరాశపరిచారు. 249 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. జోఫ్రా ఆర్చర్ వేసిన ఐదో ఓవర్లో ఓపెనర్ జైస్వాల్.. కీపర్ సాల్ట్ చేతికి చిక్కాడు. ఆ తర్వాతి ఓవర్లోనే కెప్టెన్ రోహిత్ శర్మ(2) లివింగ్‌స్టన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. అయితే తొలి డౌన్‌లో వచ్చిన శుభ్‌మన్ గిల్ క్రీజులో నిలదొక్కుకున్నాడు. శ్రేయస్ అయ్యర్‌తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. వీరు మూడో వికెట్‌కు 113 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. అర్ధసెంచరీలు పూర్తయ్యాక ప్రమాదకరంగా మారిన ఈ జోడీని బెతెల్ విడగొట్టాడు.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. ఫిల్ సాల్ట్ (43), బెన్ డకెట్ (32) తొలి వికెట్‌కు 75 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. ఎనిమిదో ఓవర్లలో 75 పరుగులతో పటిష్టంగా ఉన్న ఇంగ్లండ్ ఫిల్ సాల్ట్ రూపంలో తొలి వికెట్ కోల్పోయింది. సాల్ట్ 26 బంతుల్లోనే 43 పరుగులు చేసి రనౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత ఓవర్‌లో హర్షిత్ రాణా బౌలింగ్‌లో బెన్ డకెట్(32), హ్యారీ బ్రూక్(0)గా వెనుదిరిగారు. జో రూట్ (19) పర్వాలేదనిపించాడు. కెప్టెన్ జోస్ బట్లర్, జాకబ్ బెతెల్ ఇన్నింగ్స్‌ను చక్కదిదారు. బట్లర్, జాకబ్ అర్ధసెంచరీలు చేసి పెవిలియన్‌కు చేరారు. చివర్లో జోఫ్రా ఆర్చర్ (21 నాటౌట్) రాణించడం ఇంగ్లండ్ 248 పరుగులు చేసింది. జడేజా, హర్షిత్ రాణాకు మూడేసి, షమీ, అక్షర్, కుల్దీప్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ శుభ్‌మన్ గిల్‌కు లభించగా.. మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యతలో ఉంది. కటక్ వేదికగా రెండో వన్డే ఆదివారం జరగనుంది.

కోహ్లికి గాయం

తొలి వన్డేకు ముందు టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మోకాలి గాయం కారణంగా ఈ వన్డేకు దూరమైనట్లు రోహిత్ శర్మ వెల్లడించాడు. గాయపడ్డ తీవ్రత దృష్ట్యా వన్డేకు విశ్రాంతి ఇవ్వగా ప్రస్తుతం కోహ్లీకి తీవ్ర సమస్య లేదని తెలుస్తుంది. రెండో వన్డేనాటికి కోహ్లి కోలుకుంటాడని సమాచారం. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వెన్ను సమస్యతో ఇంగ్లండ్‌తో జరిగే వన్డే, టి20 సిరీస్‌లకు దూరమయ్యాడు.

హర్షిత్ రాణా వన్డేల్లో అరంగేట్రం చేశాడు. అతడు మ్యాచ్ ప్రారంభానికి ముందు కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి టీమిండియా క్యాప్‌ను అందుకున్నాడు.

స్కోర్‌బోర్డు...

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: సాల్ట్ (రనౌట్)శ్రేయస్/రాహుల్ 43, డకెట్ (సి)జైస్వాల్ (బి)హర్షిత్ రాణా 32, రూట్ (ఎల్‌బి)జడేజా 19, బ్రూక్ (సి)రాహుల్ (బి)హర్షిత్ రాణా 0, బట్లర్ (సి)హార్దిక్ (బి)అక్షర్ 52, బేతెల్ (ఎల్‌బి)జడేజా 51, లివింగ్‌స్టోన్ (సి)రాహుల్ (బి)హర్షిత్ రాణా 5, కర్సె (బి)షమీ 10, ఆదిల్ రషీద్ (బి)జడేజా 8, ఆర్చర్ (నాటౌట్) 21, మహమూద్ (స్టంప్)రాహుల్ (బి)కుల్దీప్ 2, అదనం 5. (47.4ఓవర్లలో ఆలౌట్) 248పరుగులు. **వికెట్ల పతనం:** 1/75, 2/77, 3/77, 4/111, 5/170, 6/183, 7/206, 8/220, 9/241, 10/248 **బౌలింగ్:** షమీ 8-1-38-1, హర్షిత్ రాణా 7-1-53-3, అక్షర్ 7-0-38-1, హార్దిక్ 7-1-37-0, కుల్దీప్ 9.4-0-53-1, జడేజా 9-1-26-3.

భారత్ ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)సాల్ట్ (బి)ఆర్చర్ 15, రోహిత్ (సి)లివింగ్‌స్టోన్ (బి)మహమూద్ 2, శుభ్‌మన్ (సి)బట్లర్ (బి)మహమూద్ 87, శ్రేయస్ (ఎల్‌బి)బేతెల్ 59, అక్షర్ (బి)రషీద్ 52, కెఎల్ రాహుల్ (సి అండ్ బి)రషీద్ 2, హార్దిక్ (నాటౌట్) 9, జడేజా (నాటౌట్) 12, అదనం 13. (38.4ఓవర్లలో) 251పరుగులు. **వికెట్ల పతనం:** 1/19, 2/19, 3/113, 4/221, 5/225, 6/235 **బౌలింగ్:** ఆర్చర్ 7-1-39-1, మహమూద్ 6.4-0-47-2, కర్సె 5-0-52-0, రషీద్ 10-1-49-2, బేతెల్ 3-0-18-1, లివింగ్‌స్టోన్ 5-0-28-0, రూట్ 2-0-10-0.

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

ప్రతి ఒక్కరి తీర్మానం
ఫైలేరియాసిస్ (ఎలిఫెంటాయాసిస్) రహిత భారతదేశం

“ మా తీర్మానం-
అందరికీ ఆరోగ్య సంరక్షణ ”

– శ్రీ నరేంద్ర మోడీ
(ప్రధాన మంత్రి)

ఫిబ్రవరి 10 దేశం ఫైలేరియాసిస్‌కు వ్యతిరేకంగా చేసే పోరాటానికి ఒక ముఖ్యమైన రోజు.

ఫైలేరియాసిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది; దాని లక్షణాలు కాటు తర్వాత 5-15 సంవత్సరాల తర్వాత కనిపిస్తాయి; ఇది హైడ్రోసెల్‌లో ఎలిఫెంటాయాసిస్ మరియు వాపుకు కారణమవుతుంది.

మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (MDA) ప్రచారం ఫిబ్రవరి 10, 2025 నుండి 2 వారాల పాటు 13 రాష్ట్రాలలోని 111 జిల్లాల్లో (ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తర ప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్) లో కొనసాగుతుంది

ఈ రోజు నుండి, ఆరోగ్య కార్యకర్తలు మీ ఇంటికి వచ్చి ఫైలేరియాసిస్‌ను నివారించడానికి మీకు మందులు ఇస్తారు, మీరు దానిని తీసుకోవాలి.

ఈ మందులు ప్రభుత్వం ద్వారా మీకు సమీపంలోని MDA బూత్‌లో ఉచితంగా లభిస్తాయి.

మరిన్ని వివరాల కోసం, మీ సమీపంలోని ఆరోగ్య కేంద్రం మరియు ఆశా దీదీని సంప్రదించండి

మనమందరం కలిసి భారతదేశాన్ని ఫైలేరియా రహితంగా మారుద్దాం.

cbc 17102/13/0022/2425

mohfw.gov.in @MoHFWIndia @MoHFW_INDIA @mohfwindia mohfwindia @mohfw_india @mohfw_india @dohfw.india

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68